
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి


మంగళవారం 2, జులై 2024 | 16 పేజీలు

## విద్యార్థినులు కష్టపడి చదవాలి



16లో..



## వలసలను నిలువరించేదెలా ?

2లో..

- పార్టీ మారిన నేతలను పట్టించుకోవద్దు అంటున్న టీఆర్ఎస్ అధినేత
- మంచి రోజులు వస్తాయని ఆశాభావం
- క్రమక్రమంగా చేర్చుకునేందుకు కాంగ్రెస్ నిర్ణయం
- స్థానిక పోరులో సత్తా చూపేందుకు

ప్రభాతవార్త, సూర్యాపేట : వరుస ఎన్నికల నేపథ్యంలో టీఆర్ఎస్ నుంచి ప్రధాన నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వలసలు క్రమక్రమంగా పెరుగుతుండడంతో టీఆర్ఎస్ అధిష్టానం చక్కదిద్దే పనిలో నిమగ్నమైంది. పార్టీ మారిన వారి గురించి ఆలోచించకుండా ఉన్నవారితో రెట్టింపు ఉత్సాహంతో పనిచేసేందుకు మాజీ ముఖ్యమంత్రి, టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. రెండు రోజుల క్రితం హైద్రాబాద్‌లో జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. శాసనసభ ఎన్నికల అనంతరం లోక్‌సభ, ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. అధికారం చేపట్టిన కాంగ్రెస్ వలసలను ప్రోత్సహించడంతో టీఆర్ఎస్ నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.



ఈ సారి పంట రుణ పరిమితి

## లక్ష్యం నెరవేరేనా ?

- ఏటా ఏటా పెరుగుతున్న సాగుపెట్టుబడులు
- జిల్లాలో నేటి వరకు రూ. 2వేల కోట్ల పంట రుణాలను మాత్రమే పంపిణీ
- వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్న అన్నదాతలు

16లో..

- నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల విక్రయాలు
- ప్రభుత్వాధికారుల అండదండలు ఉన్నాయనే అనుమానం
- ఏంటని అడిగిన వారికి ముట్టచెపుతున్న మామూళ్ళు ?
- అనుమానాలు వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

## ప్రైవేటు పాఠశాలల దోపిడీ



2లో..

## ఇక ఓన్లీ బీఎన్ఎస్




2లో..

- మూడు కొత్త న్యాయ చట్టాల అమలు
- బ్రిటీష్ వలస చట్టాలకు చెల్లుచీటి
- కనుమరుగు కానున్న ఐపీసీ, సీఆర్‌పీసీ
- సెక్షన్లు, నిబంధనల లెక్కల్లో పెనుమార్పులు
- 90రోజుల్లో దర్యాప్తు.. 60 రోజుల్లో తీర్పు
- న్యాయ చరిత్రలో కొత్త అధ్యాయం

నల్లగొండ బ్యూరో : భారత న్యాయ వ్యవస్థలో నూతన అధ్యాయానికి తెరలేచింది. మనదేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న చట్టాలు కనుమరుగుకానున్నాయి. కొత్త చట్టాలు సోమవారం నుంచి అమలులోకి వచ్చాయి. బ్రిటిష్ కాలం నాటి ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) ఇక మీదట భారతీయ న్యాయ సంహితగా(బీఎన్ఎస్), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (సీఆర్‌పీసీ) భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్)గా, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్.. భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్ఏ)గా మారాయి.

# వలసలను నిలువరించేదెలా ?

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పలు మున్సిపాలిటీల్లో అవిశ్వా తీర్మాణాలను ప్రవేశపెట్టి కాంగ్రెస్ కౌన్సిలర్‌లు, చైర్మన్‌గా ఎన్నికయ్యారు. పలువురు టీఆర్ఎస్ కౌన్సిలర్‌లు కాంగ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే. అంతేకుండా పలువురు ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ప్రధాన నాయకులు టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చి కండువాలు కప్పుకున్నారు. రోజు రోజుకు వలసలు పెరుగుతుండడంతో టీఆర్ఎస్ అధిష్టానం నివారణలో భాగంగా చక్కద్దిదే పనిలో పడింది. ముఖ్యంగా పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ శాతం మంది టీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరారు. లోక్‌సభ ఎన్నికల ముందు తరువాత ఆరుగురుటీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిన సగంతి తెలిసిందే. మరికొంతమంది చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

క్రమక్రమంగా పార్టీలోకి చేర్చుకునేందుకు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. సాధ్యమైనంత తొందరలో మరి కొంతమంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. ఈ నేపథ్యంలో టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వలసలు నివారణ చర్యలు చేపట్టారు. ఒకరిపోతే 10 మందిని తీర్చిదిద్దుకుంటామని, పార్టీ మారిన వారి గురించి ఆలోచించవద్దని పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్ధేశం చేశారు. లోక్‌సభ ఎన్నికలలో రెండు లోక్‌సభ స్థానాలైన నల్గొండ, యాదాద్రి భువనగిరిలలో టీఆర్ఎస్ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. శాసనసభ ఎన్నికల్లో 12 నియోజకవర్గాల్లో 11 చోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యలు గెలుపొందారు. ఒక సూర్యాపేటలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే గెలిచారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 11 నియోజకవర్గాలతో పాటు రెండు లోక్‌సభ ఎస్థానాల పరిధిలో అధిక శాతం టీఆర్ఎస్‌లో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు పార్టీ వీడిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ అధిష్టానం మాత్రం వివిధ పార్టీల నుంచి వచ్చిన వారిని చేర్చుకోవాలని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో కాంగ్రెస్ అగ్రనాయకత్వం క్రమక్రమంగా చేర్చుకునే పనిలో నిమగ్నమైంది. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు కాంగ్రెస్ ఇప్పటి నుంచి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుంది.

మెజార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ రంగాన్ని సిద్ధం చేసుకుంటుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న నేపథ్యంలో స్థానిక సంస్థల్లో కూడా కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతుంది. ఈ క్రమంలోనే వివిధ పార్టీల నుంచి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కూడా 8 స్థానాలను గెలుచుకున్న కాంగ్రెస్ మంచి ఊపు మీద ఉంది. దేశంలో కూడా ఇండియా కూటమి ఉంచుకోవడంతో భవిష్యత్తు తమదేనని ఆశాభావంతో కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు. కాంగ్రెస్ ఓడిపోయిన చోట బలోపేతం చేసేందుకు దృష్టి సారించింది. పలువురుఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతుండడంతో సంఖ్యాబలం పెరగనుంది. గతంలో కేసీఆర్ అనుసరించిన ఫార్ములానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుసరిస్తున్నారు. అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ తీసుకున్న మీదటే చేరికలు ప్రారంభించడంతో రాష్ట్రంలో పార్టీ మరింత బలోపేతం కానుంది. ఈ నెలలో మరికొందరు ఎమ్మెల్యేలు అధికార పార్టీ గూటికి చేరనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తుండడంతో టీఆర్ఎస్ అధిష్టానం అలెర్ట్ అయింది. మంచి రోజులు వస్తాయని ఎవరు పార్టీని వీడాల్సిన అవసరం లేదని, ప్రజా సమస్యలపై పోరాటాలు సాగిద్దామని, కాంగ్రెస్ అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలను, ఆరు గ్యారెంటీల అమలులో చేస్తున్న నిర్లక్ష్యాన్ని ఎండగట్టాని టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎవరు అధైర్యపడవద్దని, టీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన విజయాలు, చేపట్టి పూర్తి చేసిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరించాలని పార్టీ క్యాడర్‌కు పోగొట్టుకోకుండా కాపాడుకునే పనిలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకల్లు జగదీశ్వర్‌రెడ్డితో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, పార్టీని చక్కదిద్దే పనిలో క్యాడర్‌లో ఆత్మవిశ్వానిసాన్న పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. ఇదిలా ఉండగా బీజేపీ, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా తయారవుతుండడంతో నిలువరించేందుకు కాంగ్రెస్ వ్యూహాలు పన్నుతుంది. లోక్‌సభ ఎన్నికల్లో 8 స్థానాల్లో బీజేపీ గెలుపొండంతో పార్టీ బలపడకుండా కాంగ్రెస్ ఆధిపత్యాన్ని నిలిపేందుకు కాంగ్రెస్ నాయకత్వం చర్యలు తీసుకుంటుంది. బీజేపీ నుంచి పెద్దగా కాంగ్రెస్‌లో చేరికలు జరగడం లేదు. ఎక్కువగా బీఆర్ఎస్ నుంచి వలసలు కొనసాగుతున్నాయి. వలసల కారణంగా కాంగ్రెస్‌లో మొదటి నుంచి ఉన్న క్యాడర్‌కు కొత్తగా చేరిన వారికి సమన్వయం లోపిస్తుంది. అయినప్పటికి వారి మధ్య సమన్వయాన్ని పెంచి సర్దుకుపోయే దిశగా తీసుకుంటున్నారు. వర్గాలకు తావివ్వకుండా కలిసి పనిచేసేలా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వారికి దిశానిర్ధేశం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని హామీలు ఇస్తున్నారు. ఏది ఏమైనప్పటికి టీఆర్ఎస్ నుంచి వలసలు కొనసాగే పరిస్థితులే కనిపిస్తున్నాయి..

# ఇక ఓన్లీ బీఎన్ఎస్

ఈ మూడు కొత్త న్యాయ చట్టాల్లో పలు విప్లవాత్మక అంశాలను చేర్చారు. నేరాల దర్యాప్తు, శిక్షలు, కోర్టు కేసుల విచారణ, సాక్ష్యాల సేకరణ ఇలా ప్రతీ అంశంలో సంస్కరణలు స్పష్టంగా కనిపించేలా కొత్త చట్టాలు ఉన్నాయి. పోలీస్ కేసుల విచారణ విధానాల్లో ఆధునికతను వినియోగిస్తూ పారదర్శకతకు పెద్దపీట వేసేలా ఈ చట్టాలను రూపొందించారు. అలాగే కొత్త చట్టం ప్రకారం ఏదైన నేర దర్యాప్తు 90 రోజుల్లో పూర్తి కావాలి.. ఆలోపే చార్జిషీటు దాఖలు చేయాలి.. అప్పటి వరకు పూర్తికాకపోతే అనుమతితోనే మరో 90 రోజులు దర్యాప్తు కొనసాగించవచ్చు. కోర్టులో కేసులపై వాదనలు పూర్తయిన 30 రోజుల్లోగా కోర్టులు తీర్పులను వెలువరించాలి. పరిస్థితులు బట్టి మరో 30 రోజుల వరకు సమయాన్ని పొడిగించుకునే అవకాశం ఉంటుంది. గతంలో ఏళ్ల తరబడి కొనసాగిన కోర్టు విచారణలు ఇకపై కనిష్టంగా ఏడు రోజుల్లోనే తీర్పు ఇచ్చేందుకు కొత్త చట్టాలు అవకాశం కల్పిస్తున్నాయి.

**కఠిన చట్టాలు..** ఇండియన్ పినల్ కోడ్(ఐపీసీ) 163 ఏళ్ల కిందటిది దాని స్థానంలో తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహిత(బీఆన్ఎస్)లో కీలక మార్పులు తెచ్చారు. ఐపీసీలో 511 సెక్షన్లు ఉండగా, బీఎన్ఎస్‌లో 358 సెక్షన్లు మాత్రమే ఉన్నాయి. ఇందులో కొత్తగా 20 నేరాలను చేర్చారు. భిక్షాటన, మానవ అక్రమ రవాణాను కఠిన నేరంగా పేర్కొన్నారు. అలాగే పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చి శారీరకంగా కలిశాక మోసం చేస్తే పదేళ్ల జైలు శిక్షతో పాటు భారీ జరిమానా విధించనున్నారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాల జాబితాలో కిడ్నాప్, దోపిడీ, వాహనాల చోరీ, బలవంతంగా భూమి లాక్కోవడం, కాంట్రాక్ట్ హత్యలు, ఆర్థిక నేరాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల సరఫరా, ఆయుధాల సరఫరా వంటివి పాల్పడితే కఠిన శిక్షించేందుకు చట్టాలు చేశారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమాధికారం, ఆర్థిక భద్రతకు ముప్పు కలిగించే చర్యలను తీవ్రవాద చర్యగా కొత్త చట్టంలో చేర్చారు.

# ప్రైవేటు పాఠశాలల దోపిడీ

తిరుమలగిరి ప్రభాతవార్త:

జిల్లాలో ప్రైవేటు విద్యా సంస్థలు కొత్త దందాకు తెరలేపాయి. ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రులను చాలా రకాలుగా దోచుకుంటున్న ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు ఇప్పుడు ట్యూషన్ల పేరిట అదనంగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒక్కో సబ్జెక్టుకు వేల రూపాయల్లో వసూలు చేస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

## ప్రైవేటు దోపిడీ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లో పుస్తకాల విక్రయాలు

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం పుస్తకాలు అమ్మడం నేరం. విద్యాహక్కు చట్ట ప్రకారం పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉన్నప్పటికీ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలతో కుమ్మక్కై ప్రైవేట్ పాఠశాలల దోపిడీకి సహకరిస్తున్నరని విద్యార్థుల తల్లిదండ్రులు నుండి ఆరోపణలు వస్తున్నాయి. మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఇష్టారాజ్యంగా విద్యార్థులకు అధిక రేట్లలో పుస్తకాల విక్రయాలు జరిపిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ప్రభుత్వ అధికారుల అండదండలతోనే ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా పుస్తకాల విక్రయాలు జరుపుతున్నారని మండలంలో ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా విద్యార్థి సంఘాల నాయకులు ఇదేంటని ప్రశ్నిస్తే వారికి తగినంత మామూలు ముట్టజెప్పి వారిని కూడా కంట్రోల్ చేస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆయా ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పటికే వివిధ రకాల పుస్తకాలకు సంబంధించిన పబ్లికేషన్స్ వారు కొన్ని వందల సంఖ్యలో పుస్తకాలు ఆయా ప్రైవేట్ పాఠశాలలకు పంపినట్లు సమాచారం. అకస్మాత్తుగా ఎవరైనా ప్రభుత్వాధికారులు తనిఖీ పేరుతో వచ్చినప్పుడు వారికి కూడా ఏదో ఒక విధంగా మామూలు ముట్టజెప్పి వారిని కూడా మౌనంగా వెనక్కి పంపిస్తున్నట్లు ప్రజలలో గుసగుస వినపడుతుంది. నర్సరీ, యూకేజీ మొదలు పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలు, నోటు బుక్కులే కాకుండా స్టేషనరీ, యూనిఫాంలు కూడా పాఠశాల ఆవరణలోనే విక్రయిస్తున్నారు. మరికొన్ని పాఠశాలల యాజమాన్యాలు సమీపంలో గదులను అద్దెకు తీసుకుని పుస్తకాల దందా సాగిస్తున్నారు. ఏటా ఇదే తంతు జరుగుతున్నా సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

## ఇష్టారాజ్యంగా దోపిడి

ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, స్టేషనరీ విక్రయాలతో పాటు ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తున్నారు. అధిక ఫీజులకు తోడు అడ్మిషన్ ఫీజును పాఠశాలల యాజమాన్యాలు ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. మండలంలోని ఆయా ప్రైవేట్ పాఠశాలల్లో ఇంత యదేచ్ఛగా జరుగుతున్న పుస్తకాల విక్రయాలను అడ్డుకోవాలని, నిబంధనలకకు విరుద్ధంగా పుస్తకాలు విక్రయిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. తిరుమలగిరి మండల విద్యాధికారిని వివరణ కోరగా తిరుమలగిరి మండలంలో ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు అమ్మిన సంఘటనలు తమ దృష్టికి రాలేదని వచ్చినట్లయితే సీజ్ చేస్తామని ఆయన తెలిపారు.

# ఈ సారి పంట రుణ పరిమితి లక్ష్యం నెరవేరేనా ?

నల్గొండ అర్బన్, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం రతు బంధును ప్రకటించకపోవడం, బ్యాంకర్లు సకాలంలో రుణాలు ఇవ్వకపోవడంతో రైతులకు వ్యవసాయం కత్తిమీద సాములాగా తయారైంది. కాలం వచ్చినెత్తిమీద కూర్చోవడంతో రైతు పెట్టుబడుల కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుంది. జిల్లాలో 5.49 లక్షల మంది రైతులు ఉన్నారు. నల్గొండ జిల్లాలో ఏటా పంట సాగు పెట్టుబడి పెరుగుతూనే ఉన్నది. దుక్కులు దున్నటం మొదలుకుని, విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ధరలు, కూలీల ధరలు, పంట సాగుకు ధరలు ఏటా పెరుగుతూనే ఉన్నాయి. దీంతో రైతులపై పెట్టుబడి భారం ఏటా ఏటా పెరుగుతున్నది. రైతలు పంట రుణాల కోసం బ్యాంకర్ల వైపు ఎదురుచూస్తున్నారు. బ్యాంకర్లు మాత్రం పెరిగిన సాగు పెట్టుబడులకు అనుగుణంగా రుణ పరిమితి (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్) పెంచడం లేదు. దీంతో రైతులకు పెట్టుబడి తిప్పలుతప్పడం లేదు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌కు అనుగుణంగా ప్రతి ఎకరాకు వచ్చే పంట రుణం సరిపోకపోవడంతో రైతులపై ఆర్థిక భారం పడుతున్నది. జిల్లాలో వానాకలం సీజన్ ప్రారంభమైంది. వర్షాలు విత్తనాలు విత్తుకోవడం, ఎరువులు కోనుగోలు చేస్తున్నారు. దుక్కులు దున్నటం, విత్తనాలు విత్తుకోవడం, ఎరువులు కొనుగోలు చేస్తున్నారు. వానాకాలం సీజన్ 11.56 లక్షల ఎకరాల్లో రైతులు సాగుచేస్తారని, వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇప్పటి వరకు 2.50లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. వర్షాలు కురుస్తుండడంతో వానాకాలం సాగు వేగంగా సాగుతోంది. రైతులు పంటల సాగు ప్రారంభించినా బ్యాంకర్లు ఇప్పటి వరకు పంట రుణాలు ఇవ్వడం ప్రారంభించలేదు. దీనికి తోడు 2024 -2025 ఆర్థిక సంవత్సరానికి స్టేట్ లెవెల్ టెక్నికల్ కమిటీ (ఎస్ఎల్‌టీసీ) ఖరారు చేసిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఏమాత్రం పెరగకపోవడమే అవుతున్నది. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఏ మాత్రం పెరగకపోవడమే ఇందుకు కారణం. బ్యాంకర్లు నిర్ధేశించిన లక్ష్యం నెరవేర్చే దిశగా కనిపించడం లేదు. కేవలం ఇప్పటి వరకు జిల్లాలో 24 శాతం మాత్రమే రైతులకు రుణాలను పంపిణీ చేశారు. 2024 -2025 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకర్లు రైతులకు రూ.9,118 కోట్లతో వార్షిక రుణాలను పంపిణీకి ప్రణాళికలను రూపొందించారు. కానీ ఇప్పటి వరకు రూ.2వేల కోట్లను మాత్రమే పంపిణీ చేశారు. దీంతో రైతులలో ఆందోళన నెలకొంది. బ్యాంకర్లు రుణాలను సకాలంలో ఇవ్వకపోవడంతో వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుంది.

## రైతులకు ఆర్థిక ఇబ్బందులకు ..

బ్యాంకర్లు రైతులకు ఎకరాకు ఎంత మేర పంటరుణాలు ఇవ్వాలి. (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్) అనేది స్టేట్ లెవెల్ టెక్నికల్ కమిటీ (ఎస్ఎల్‌టీసీ) ఖరారు చేస్తుంది. ఎస్ఎల్‌టీసీలో నాబార్డ్, ప్రధాన బ్యాంకర్లు స్టేట్ కో.ఆపరేటివ్ బ్యాంకు ప్రతినిధులు ఉంటారు. పంటల సాగుకు మొదలు పంట చేతికి వచ్చే వరకు పంటల వారీగా రైతుకు వచేన ఖర్చును అంచనా వేసి ఎస్ఎల్‌టీసీ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ (పంట రుణ పరిమితి) ప్రకటించింది. రుణ పరిమితిని ఎస్ఎల్‌టీసీ ప్రధాన పంటలపై వకి, పత్తి పంటలకు మాత్రమే రూ.1000 పెంచారు. ఉద్యానవన పంటలపై సైతం చాలా వరకు రుణ పరిమితి పెంచలేదు. దీంతో స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచకపోవడంపై రైతుల్లో అసంతృప్తి నెలకొంది. ఎస్ఎల్‌టీసీ ఖరారు చేసిన రుణ పరిమితికి అనుగుణంగానే జిల్లాలోని బ్యాంకర్లు రైతులకు పంట రుణాలను మంజూరు చేస్తారు. 2024 -2025 ఆర్థిక సంవత్సరంలో రుణ పరిమితి ఎక్కువగా పెంచకపోవడంతో రైతులకు ఎకరాకు తాము ఖర్చు చేసే పెట్టుబడి కంటే తక్కువ మొత్తంలో పంట రుణం వచ్చే అవకాశం ఉంది. 2024 -2025 ఆర్థిక సంవత్సరంలో వరి ఎకరాకు సాగుకు రూ.45వేల రుణం ఇవ్వనున్నారు. జొన్న పంటకు గత ఆర్థిక సంవత్సరంలో రూ.19వేలు రుణం ఇవ్వగా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.19వేలు రుణం ఇవ్వనున్నారు. మొక్కజొన్నకు ఎకరాకు గత ఆర్థిక సంవత్సరంలో రూ.34 వేల రుణం ఇవ్వగా, ప్రస్తుతం అంతే మొత్తం ఇవ్వనున్నారు. కంది పంటపై గత ఆర్థిక సంవత్సరంలో రూ.21 వేల రుణం అందజేయగా ఈ ఆర్థిక సంవత్సరంలో అంతే మొత్తం రుణం బ్యాంకర్లు ఇవ్వనున్నారు. జిల్లాలో అత్యధికంగా రైతులు సాగు చేసే పత్తి పంటపైనా బ్యాంకర్లు రుణ పరిమితి పెంచలేదు. గత ఏడాది రూ.45 వేలు రుణం ఇవ్వగా ఈ ఆర్థిక సంవత్సరంలో పత్తికి ఎకరాకు రూ.46వేల రుణం ఇవ్వనున్నారు. జిల్లాలో రైతులు ఎక్కువగా సాగుచేసే పత్తి, వరి, కంది, మొక్కజొన్న, జొన్నపంటల సాగుకు పెట్టుబడి ఏటా గణనీయంగా పెరుగుతున్నది. ప్రస్తుతం పత్తి పంట సాగుకు ఎకరాకు రూ.50 నుంచి రూ.55వేల వరకు పెట్టుబడి అవుతున్నది. బ్యాంకర్లు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ మాత్రం రూ.46వేలు ఉంది. ఎకరం వరి సాగుకు రైతులకు రూ.50వేల వరకు ఖర్చు అవుతున్నది. బ్యాంకర్లు వరిపై ప్రకటించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ రూ.45వేలు ఉంది. ప్రతి పంటపై బ్యాంకర్లు ప్రకటించి రుణ పరిమితి తక్కువగా ఉంది. దీంతో రైతులు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

## స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అనుగుణంగా దక్కని రుణాలు

జిల్లాలోని బ్యాంకర్లు రైతులకు వంద శాతం పంట రుణాలు ఇవ్వడంలో విఫలం అవుతున్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌కు అనుగుణంగా రుణాలు ఇవ్వడం లేదు. దీనికి తోడు వార్షిక రుణ ప్రణాళికలో ఖరారు చేస్తున్న లక్ష్యానికి అనుగుణంగా బ్యాంకర్లు పంట రుణాలు ఇవ్వడం లేదు. దీంతో రైతులపై ఆర్థిక భారం పెరిగి వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా 20 బ్యాంకర్లు రైతులకు పంట రుణాలు ఇస్తున్నారు. ఏటా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అనుగుణంగా రుణాలు ఇవ్వాల్సి ఉండగా, ప్రతి పంటకు కేవలం రూ.1000 నుంచి రూ.2వేలు మాత్రమే పెంచుతూ ఇబ్బందులు పెడుతున్నారు. దీనికి తోడు పంట భీమా డబ్బులను సైతం పంట రుణంలోనే మినహాయించుకుంటున్నారు. దీంతో రైతుల చేతికి అంతంతమాత్రంగానే డబ్బులు వస్తున్నాయి. 2023 -2024 ఆర్థిక సంవత్సరంలో రూ.7,175 కోట్ల పంట రుణాలు ఇవ్వాల్సి ఉండగా, రూ.7,470 కోట్ల రుణాలు ఇచ్చినట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ తెలిపారు. 2024 -2025 ఆర్థిక సంవత్సరానికి రూ.9,118 కోట్ల పంట రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లు లక్ష్యంగా నిర్ధేశించుకున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే రూ.2వేల కోట్లను పంట రునాలు ఇచ్చారు. ఈ సారైనా వంద శాతం పంట రుణాలను బ్యాంకర్లు ఇస్తారో లేదో వేచి చూడ్సాలిందే. 2024 - 2025 ఆర్థిక సంవత్సరానికి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఎకరాకు కనిష్టం నుంచి గరిష్టంగా ఇచ్చే పంట రుణం ఉన్నాయి. వరి పంటల 2023 -2024 సంవత్సరంలో రూ.42,000 నుంచి రూ.45,000 ఇవ్వగా 2024 - 25 సంవత్సరంలో రూ.43,000 నుంచి రూ.45,000లుగా నిర్ణయించారు. 2023-24వ సంవత్సరంలో రూ.42,000 - రూ.45,000ఇవ్వగా, 2024-25 సంవత్సరంలో రూ.44,000 -రూ.46,000గా నిర్ణయించారు. కంది పంటకు 2023-24 సంవత్సరంలో రూ.18,000 - రూ.20,000 ఇవ్వగా 2024-25 సంవత్సరంలో రూ.19,000 - రూ.21,000గా నిర్ణయించారు. మొక్కజొన్న పంటకు 2023-24 సంవత్సరంలో రూ.28,000 - రూ.28,000, అదేవిధంగా 2024 -2025వ సంవత్సరంలో రూ.28,000 -రూ.28,000గా నిర్ణయించారు. పెసర పంటకు 2023-24వ సంవత్సరంలో రూ.16,000 -రూ.18,000, అదేవిధంగా రూ.2024-25 రూ.16,000 - రూ.18,000 నిర్ణయించారు. జిల్లాలో వానాకాలం 2024-25 సీజన్‌లో ప్రధాన పంటల సాగు అంచనాలు ఇలా ఉన్నాయి. పత్తి 5,68,734 ఎకరాలలో, వరి 5,08,444 ఎకరాలలో, కంది 3940 ఎకరాలలో, వేరశనగ 270 ఎకరాలలో, పెసర్లు 1078 ఎకరాలలో మినుములు 500 ఎకరాలలో సాగు చేయుటకు వ్యవసాయ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది.

# చిన్నకొండూరు రోడ్డు విస్తరణలో తమకు అన్యాయం చేయొద్దు

చౌటుప్పల్, జూలై 1 ప్రభాతవార్త

చౌటుప్పల్ పట్టణంలోని చిన్నకొండూరు రోడ్డు విస్తరణలో సాధ్యమైనంత వరకు బైపాస్ రోడ్డు విస్తరణ చేపట్టి పాత ఊరి నివాసితులను ఆదుకోవాలని అఖిలపక్ష నాయకులు కోరారు. చిన్నకొండూరు రోడ్డులో నివాసం ఉంటున్న నివాసితులు సోమవారం సానిక రామాలయం వద్ద సమావేశమై విస్తరణ చేపడితే జరిగే నష్టంపై రోడ్డులో పర్యటించి అంచనా వేశారు. అనంతరం తమకు జరుగుతున్న నష్టాన్ని వివరిస్తూ ఆర్డీఓ, తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజులకు వేర్వేరుగా విన్నవించారు. మున్సిపల్ చైర్మన్ రాజుతో అఖిలపక్ష నాయకులు సమావేశమయ్యారు. రోడ్డు విస్తరణలో చిన్నకొండూరు రోడ్డులోని కమాన్ వద్ద ఉన్న మాదిరిగానే రోడ్డు విస్తరణ చేపడితే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. రోడ్డు మధ్య నుంచి రెండు వైపుల కలిపి 66 ఫీట్ల రోడ్డుగా విస్తరిస్తే వందేళ్ల నుంచి నివాసం ఉంటున్న తమకు ఇండ్లు కోల్పోయి రోడ్డుపాలు కావాల్సి వస్తుందన్నారు. తమకు పాత ఇండ్లు తప్పా మరే



ఇతర స్థలాలు లేవన్నారు. రోడ్డు విస్తరణ చేపడితే ఆర్టీసి బస్టాండ్ సమీపంలోని జిల్లా వారి కాంప్లెక్స్ నుంచి పెద్ద చెరువు కట్టను వెడల్పు చేస్తూ చిన్నకొండూరు రోడ్డుకు బైపాస్ రోడ్డు చేయడం వల్ల ఎలాంటి నష్టం జరుగదని చైర్మన్‌కు విన్నవించారు. ఈ విషయంపై ఆయన స్పందిస్తూ మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాబోయే 50 ఏళ్ల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పట్టణాభివృద్ధిని చేపట్టాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాడని, ప్రజలకు నష్టం జరుగకుండా అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని ముందుకు వెళ్తామని, రోడ్డు విస్తరణలో ఎవ్వరు నష్టపోకుండా చూసుకుంటూ ముందుకు సాగు దామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బిజెపి ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, కౌన్సిలర్లు దండ హిమబిందు అరుణ్‌కుమార్, బొడిగె అరుణ బాలక్రిష్ణ, తాడూరి శిరీష పరమేష్, నాయకులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, రామనగోని శంకర్, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఊడుగు మల్లేశం, కాసుల వెంకటేశం, ఊడుగు మల్లేశం, మునుకుంట్ల సత్యనారాయణ, వరగంటి రాజేందర్, బొబ్బిళ్ల శ్రీరాములు, మహేందర్, మామిడి రాములుగౌడ్, చింతకింది అంజయ్య, రాజపేట అశోక్, రాజు, శంకర్, డాకోజు లక్ష్మీనారాయణ, పాండాల మల్లేశం, యాట ప్రవీణ్, మామిడి శివ, పాండాల కిరణ్, డాకోజు అజయ్‌కుమార్ తదితరులున్నారు.

# ప్రజలకు పునర్జన్మనిచ్చే దేవుళ్లు వైద్యులు

బీబీనగర్, జూలై 1 ప్రభాతవార్త




వైద్య వృత్తి ఎంతో ప్రాధాన్యతో కూడినదని, పునర్జన్మ నిచ్చే దేవుళ్లు వైద్యులని ఎంపిటిసి గోలి నరేందర్‌రెడ్డి అన్నారు. జాతీయ డాక్టర్స్ డే వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో ఉషోదయ ఆస్పత్రి చైర్మన్ డా॥సత్య నారాయణ, డా॥దుర్గా ప్రసాద్, డా॥మౌనికలతో పాటు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులను ఘనంగా సన్మానించారు. ఉషోదయ ఆస్పత్రి ఆధ్వర్యం లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్ష చేసి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి టంటం భార్గవ్, మల్లగారి శ్రీనివాస్, నెరెళ్లపల్లి ఆంజనేయశర్మ, సత్యనారాయణ, టంటం జహంగీర్, కాసుల ఆంజనేయులుగౌడ్, పంజాల శ్రీనివాస్‌గౌడ్, ఎండి.మోహిన్, అనంతరెడ్డి, ఉప్పలచి శ్రీకాంత్, పంజాల సదానందంగౌడ్, వెంకటేశంగౌడ్, బూరి సుదర్శన్, నరహరి, లాలయ్యగౌడ్, శ్రీధర్, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, రాళ్లబండి వెంకటేశం, శ్రీనివాస్ తదితరులున్నారు.

# సుపరిపాలన అందించాలన్న లక్ష్యంతో పనిచేశాం





: ఎంపిపి సుధాకర్‌గౌడ్

బీబీనగర్, జూలై 1 ప్రభాతవార్త

సుపరిపాలన అందించాలన్న లక్ష్యంతో అధికారుల సమన్వయంతో పనిచేసినట్లు ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశం, పదవీ విరమణ సన్మాన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అందరి సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. అందరి సమన్వయం కరోనా కష్టకాలాన్ని ఎందుర్కోవడం జరిగిందన్నారు. అత్యధికంగా వాక్సిన్ వేయడంలో మండలాన్ని ముందజలో ఉంచినట్లు తెలిపారు. విద్య బాగుందని దేశం బాగుంటుందని సిద్ధాంతం నమ్మినవాడిగా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దాలన్న తాపత్రయంతో పనిచేసినట్లు తెలిపారు. భగవంతుడు అవకాశం ఇస్తే విద్యా రంగాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామన్నారు. జెడ్పీటిసి గోలి ప్రణిత పింగల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవ చేయాలన్న లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చి తమవంతు మండల అభివృద్ధి కృషి చేసినట్లు తెలిపారు. ఎంపిటిసిలు పంజాల రామాంజనేయులుగౌడ్, గోలి నరేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ ఎంపిటిసీల పదవులు కేవలం అలంకార ప్రాయంగానే ఉన్నాయని, ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు లేకపోవడం వల్ల ఎంపిటిసిలు ఏమి చేయలేక పోయినట్లు తెలిపారు. అసలు ఎంపిటిసి పదవి తీసివేసిన పరవాలేదు అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సర్పంచులు అప్పులు చేసి అభివృద్ధి చేశారన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి, జెడ్పీటిసి, వైస్ ఎంపిపి, ఎంపిటిసిలను పదువులురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీధర్, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, ఎంపిటిసిలు గోరుకంటి బాలచందర్, టంటం రఘు, సత్యవతి, వాణి, రజిత, స్వప్న, బీమ్లా నాయక్, అండాలు, వసంత తదితరులున్నారు.

# అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందించాలి

సంస్థాన్‌నారాయణపురం, జూలై 1 ప్రభాతవార్త



అర్హులైన పేద ప్రజలకు కొత్త రేషన్ కార్డులు అందించాలని బిజెవైఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతుకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాలకు ప్రజలు దూరమయ్యారన్నారు. రేషన్ కార్డులు లేక ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని, గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా రేషన్ కార్డులు లేని పేదలకు ఇస్తామన్న రేషన్ కార్డులను సత్వరం జారీ చేయాలన్నారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, జూలై 1 ప్రభాతవార్త

అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని వైద్యులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యం అంటే ఒక వృత్తిగా కాకాండా మనుషులని బ్రతికించే మహాశక్తిగా ప్రజలకి అందిస్తున్న సేవలను ప్రశంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ నాయక్, నాయకులు ఉబ్బు వెంకటయ్య, వైద్యులు డా॥అలివేలు, డా॥ కాటం రాజు, డా॥రాజగోపాల్, డా॥ఉమామహేశ్వరి, డా॥శ్వేతా ప్రియాంక, మున్సిపల్ అధికారులు తదితరులున్నారు. అదే విధంగా డాక్టర్స్ డే సందర్భంగా పంతంగి గ్రామంలో డా॥చినుకాని శివప్రసాద్‌ను ఎంపిటిసి బోయ ఇందిరా, పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్‌లు ఘనంగా సన్మానించారు.



# ఆయాన్ష్ బార్గవ్ ద్వితీయ వార్షికోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

చౌటుప్పల్, జూలై 1 ప్రభాతవార్త



ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేయతలపెట్టిన రక్తదాన శిబిరం వాల్ పోస్టర్లు, కరపత్రాలు, బ్యానర్‌ను సోమవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవే లక్ష్యంగా ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్టు సేవలను కొనియాడారుతూ భవిష్యత్తులో కూడా మరింత ముందుకు సాగుతూ ప్రజా ఆదరణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపకులు బోదుల మురళి, సలహాదారులు రిజ్వాన్, షకీల్, శ్రీను, శివ, కార్తీక్, శ్రీకాంత్, వెంటక్, విగ్నేష్ తదితరులున్నారు.

# వైద్య వృత్తి ఎంతో గొప్పది

హాలియా, ప్రభాతవార్త, జూలై 1:




వైద్య వృత్తి ఎంతో గొప్పదని, పవిత్రమైందని హాలియాలోని న్యూకిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ మనాది రవీందర్ అన్నారు. సోమవారం పాఠశాలలో డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సామాజిక సేవే లక్ష్యంగా పని చేస్తున్న ప్రముఖ దంత వైద్య నిపుణుడు డాక్టర్ జలపాటి రాఘవేంద్ర, కత్తి కోటిరెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ డాక్టర్ జలపాటి రాఘవేంద్ర, కత్తి కోటిరెడ్డిల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వనం మహోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు

**నడిగూడెం, జూలై01, ప్రభాతవార్త :**

వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో 475 నర్సరీలలో మొక్కలు పెంచారు. 9వ విడత వనమహోత్సవంలో జిల్లా వ్యాప్తంగా 35.24లక్షల మొక్కలు నాటే లక్ష్యంగా నిర్ణయించారు. నర్సరీలలో 42లక్షల మొక్కలు పెంచారు. ఈ మేరకు స్థలాలను గుర్తించి సోమవారం గుంతలు తీయడం ప్రారంభించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గుంతలు తీస్తున్నారు. జిల్లాలో 6600 ప్రాంతాలను గుర్తించి 341 చోట్ల మొక్కలను నాటేందుకు వీలుగా గుంతల తవ్వకం చేపట్టారు. జిల్లాలో 475 గ్రామపంచాయతీలు ఉండగా ఒక్కొక్క గ్రామంలో ఒక నర్సరీను ఏర్పాటు చేశారు. డీఆర్‌డీఏ అటవీ శాఖల ఆధ్వర్యంలో ఈ నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలు పెంచారు. ప్రభుత్వ స్థలాలు, కార్యాలయాలు, రహదారులకు ఇరువైపులా విద్యాసంస్థల్లో మొక్కలు నాటేందుకు ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఆయా గ్రామాల్లో నర్సరీలు ఏర్పాటు చేయడంతో వివిధ రకాల మొక్కలు అందుబాటులో ఉన్నాయి. పండ్లు, పూలమొక్కలు అధిక శాతం ఉన్నాయి. ఏఏ శాఖ ఆధ్వర్యంలో ఎన్ని మొక్కలునాటాలో లక్ష్యాలను



నిర్ణయించారు. జూలై మాసంలో పూర్తిగా మొక్కలు నాటే లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. 2015లో అప్పటి ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత హరితహారం కార్యక్రమ స్థానంలో వన మహోత్సవం అని పేరుతో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుడుతుంది. చెట్లను పెంచడంతో పాటు అటవీ శాతాన్ని పెంచి అధిక వర్షపాతం నమోదు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

## దండోర రజితోత్సవాలకు తరలండి

**నడిగూడెం, జూలై01, ప్రభాతవార్త :**



సమస్యల సాధనకు ఈ నెల 7న జరపతలపెట్టిన మాదిగ దండోర రజితోత్సవాలకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ బాణాల అబ్రహం కోరారు. ఈ మేరకు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ప్రచారం నిర్వహించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... రజిజోత్సవాలకు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు హైద్రాబాద్ తరలి రావాలని అన్నారు. 1994లో ఏర్పడ్డ మాదిగ దండోర ఉద్యమం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిగా ఏర్పడి ఏబీసీడీ వర్గీకరణ లక్ష్యంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో మేడి పాపయ్య నాయకత్వంలో రజితోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము, నాగరాజు, తిరుపతి, వెంకన్న, వీరబాబు, శ్రీనివాస్, బాబురావు, కృష్ణ, కిరణ్, రాజశేఖర్, సందీప్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలి

**కోదాడ ప్రభాతవార్త:**

పెరిగిన నిత్యవసర ధరలతో పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం తక్షణమే పేద ప్రజల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెమిడాల రాజు అన్నారు. సమస్యలను పరిష్కరిచాలంటూ సోమవారం ఆర్డీవో సూర్యనారాయణకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ కూలీలు వేసవిలో పనిచేసినప్పటికీ నేటి వరకు వారికి డబ్బులు చెల్లించలేదని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు దాటుతున్న నేటి వరకు ఆ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకపోవడంతో పెరిగిన నిత్యవసర ధరలతో పేదల జీవితం దుర్భరంగా మారింది అన్నారు. ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కొత్త



రేషన్ కార్డులు మంజూరు చేయలేదని, వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలను సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా నియంత్రించాలన్నారు. ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపడంతో పాటు విద్యుత్ కోతలు లేకుండా నాణ్యమైన కరెంటును అందించాలన్నారు. ఈ కార్యక్రమలో బి.వసరం, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్ బహుకరణ

-బ్యాంకు డే సందర్భంగా మేనేజర్ల దాతృత్వం

**అనంతగిరి ప్రభాతవార్త:**



జూలై 1 బ్యాంక్ డే సందర్భంగా కోదాడ ఎస్బీఐ నాలుగు బ్రాంచ్ల మేనేజర్లు కలిసి అనంతగిరి మండలం గొండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్‌ని బహుకరించారు. తదనంతరం పాఠశాల ఆవరణలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మేనేజర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామీణ పేద విద్యార్థులకు అందే సాయం మాకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. ఇట్టి అవకాశం ఉపయోగించుకునీ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజంలో స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్లు సందీప్ కుమార్, వీరస్వామి, మౌనిక, కార్యాలాల్ పటేల్ పాఠశాల హెచ్ఎం తల్లాడ శ్రీనివాసరావు, ఏపీసీ కమిటీ చైర్మన్ జిల్లా అరుణ, పాఠశాల దాత వంకాయలపాటి రమేష్, ఉపాధ్యాయ బృందం అశోక్ రెడ్డి, లక్ష్మీ నరసయ్య, ఉపేందర్, విజయ్ కుమార్, వెంకటరత్నం, వేణు, ఎల్లయ్య, శ్రీధర్ నాగేశ్వరరావు రజిని తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు పండిట్ సోమయాజుల లక్ష్మీనర్సింహశాస్త్రి మృతి

**మఠంపల్లి జూలై 1 ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని వివేకవర్ధిని విద్యాలయంలో తెలుగు పండిట్ ఉపాధా య్యయుడిగా సేవలందించి పదవీ విరమణ పొందిన కవి, తెలగు రచయిత సోమయాజుల లక్ష్మీనర్సింహ శాస్త్రి (86) ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. పాఠశాల ఉపాద్యాయుడిగా, వ్యాఖ్యాతగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది. భద్రాచలం సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాలకు వా ¸ఖ్యాతగా, మట్టపల్లి శ్రీలక్ష్మి నరి ్సంహస్వామి కళ్యాణోత్సవాలకు ప్రతి సంవత్సరం వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఎందరో విదా ్యర్థులు ఆయన దగ్గర విద్యను నేర్చుకొని ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారు. వివిధ ప్రాంతాలలో ఉన్న, వివిధ హోదాలలో ఉన్న ఎందరో సోమవారం ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేసి నివాళులర్పించారు. ఆయన మృతి తీరని లోటని అన్నారు. అంత్యక్రియల్లో పాల్గొని గురువు కు కడసారి వీడ్కోలు తెలియజేశారు.




## కళ్యాణమండప నిర్మాణానికి రూ.లక్ష విరాళం

**నడిగూడెం,జూలై01, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన నడిగూడెం శ్రీకోదండ రామస్వామి దేవాలయ కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. మండలంలోని కాగిత రామచంద్రాపురం గ్రామానికి చెందిన అలుగుబెల్లి సత్యనారాయణరెడ్డి, లక్ష్మమ్మ జ్ఞాపకార్థం రిటైర్డ్ ఉపాధ్యాయులు అలుగుబెల్లి అప్పారెడ్డి, రుక్మిణమ్మ దంపతులు రూ.1,11,116లు సోమవారం విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు కొండా వెంకన్న, భువనగిరి ఉపేందర్, దివ్వెల శ్రీనివాసరావు, వందనపు దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్య పుస్తకాల పంపిణీ

**నడిగూడెం, జూలై01, ప్రభాతవార్త :**



ఇంటర్‌మీడియట్ విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం పాఠ్యపుస్తకాలను ప్రిన్సిపల్ ఎం.సోమయ్య పంపిణీ చేశారు. ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందజేశారు. మంచిగా చదువుకుని విద్యార్థులంతా ఉత్తీర్ణులు కావాలని అన్నారు. ఎంసెట్‌లో మంచి మార్కులు సాధించి ఇంజనీరింగ్, మెడిసన్‌లో సీట్లు సాధించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్‌లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

-మరొకరికి తీవ్ర గాయాలు

**మునగాల ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాలపాలైన సంఘటన మండల పరిధిలోని తాడ్వాయి వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఛత్తీస్‌ఘఢ్‌కు చెందిన గజేంద్ర(26), లచిన్‌లు బోర్ మిషన్ వర్కర్‌గా పనిచేస్తున్నారు. ఆదివారం రాత్రి తాడ్వాయి పెట్రోల్ బంక్‌లో నిద్రించి సోమవారం వారి పని నిమిత్తం ఉదయం సమయంలో రహదారిపై నడుచుకుంటూ వెళ్తుండగా విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్తున్న కారు ఢీ కొట్టడంతో గజేంద్ర అక్కడికక్కడే మృతి చెందారు. కాగా లచిన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో సూర్యాపేట తరలించగా అక్కడ నుంచి మెరుగైన చికిత్సకై హైదరాబాద్ తరలించారు. బోర్ ఓనర్ సూడి భాస్కర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంజిరెడ్డి తెలిపారు.

## కస్టమర్లకు నాణ్యమైన ఆహారం అందించాలి

**కొండమల్లేపల్లి, జూలై 1 ప్రభాతవార్త:**
కస్టమర్లకు నాణ్యమైన ఆహారాన్ని సరసమైన ధరలకు అందించాలని ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో డీఆర్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ఎంపీపీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని తాజా వస్తువులతో ఎప్పటికప్పుడూ నాణ్యమైన వంటకాలను వినియోగదారులకు అందించాలని అన్నారు. అనంతరం డిఆర్ హోటల్ యజమాన్యం దూదిమెట్ల యాదగిరి, రాజవోని సురేష్‌కృష్ణ, రాజవోని యాదగిరిలు, ఎంపీపీ, స్థానిక ప్రజాప్రతినిధులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల



వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు మాద్గుల యాదగిరి, శంకర్ నాయక్, మండల నాయకులు రమావత్ రాజునాయక్, ముడావత్ మంగ్యానాయక్, ఏకుల సురేష్, బక్కులయ్య, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి కృషి

**కొండమల్లేపల్లి, జూలై 1 ప్రభాతవార్త:**



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు ఎప్పటికప్పుడూ పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎంపీడీవో బాలరాజురెడ్డి అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 60 దరఖాస్తులు వచ్చాయని అందులో ఎంపీడీవో అధికార పరిధిలో 43 దరఖాస్తులు, రెవిన్యూ పరిధిలో 17 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ద్వారక్, ఎంపీవో వెంకట నర్సింహారావు, డా.ఉషారాణి, ఏపీఎం శ్రీనివాస్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ, అబ్బనబోయిన వరలక్ష్మీ, వివిధ విభాగాల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సీనియర్ అసిస్టెంట్ వినోద్ రెడ్డి, అమర్, శ్రీరాములు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యునికి శుభాకాంక్షలు తెలిపిన పట్టణ వాసులు

**నార్కట్‌పల్లి, జూలై 1 ప్రభాతవార్త**



నార్కట్‌పల్లి పట్టణ మరియు మండల ప్రజలకు నిర ంతరం వైద్య సేవలను అందిస్తూ అందరికీ ఆపద సమయంలో ఆప్తునిలా ఆదుకుంటున్న గ్రామీణ వైద్యులు పాల్వాయి ప్రసాద్ సేవలు ఎంతో అద్వితీయమైనవని అన్నారు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఇడుకుళ్ళ భిక్షమయ్య అన్నారు. సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్వాయి ప్రసాద్‌ను శాలువాలతో ఘనంగ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో దేవరశెట్టి నారాయణ, బండారు రాంబాబు, రంగ లక్ష్మీనారాయణ, బండారు శ్రీనివాసులు, గట్టు వికాస్, రేపాల శివశంకర్, బండారు రమేశ్,సాయిగణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలి

జరుపుల జగన్ నాయక్
టిఎన్ఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు



**దేవరకొండ, జులై 01, ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పాఠశాలలో విద్యార్థులకనుగుణంగా మౌలిక వసతులు కల్పించకుండా ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు చేపట్టకపోవడం విచార కరమన్నారు. ఇప్పటికైనా ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి.

## ఘనంగా అంతటి నర్సింహ గౌడ్ జన్మదిన వేడుకలు

**చిట్యాల రూరల్, జులై 1, ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి నర్సింహగౌడ్ జన్మదిన వేడుకలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి నర్సింహకు శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం కేక్‌కట్ చేయించి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, కాసాల నర్సిరెడ్డి, చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, పల్లపు బుద్ధుడు, గోలి గణేష్, చిన్నమల్లయ్య, పలువురు వెలిమినేడు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్‌బోలో డాక్టర్స్ డే వేడుకలు

**కొండమల్లేపల్లి, జూలై 1 ప్రభాతవార్త:**




జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో డాక్టర్స్ డే వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. వివిధ విద్యార్థులు డాక్టర్ల వేషాధారణాలతో వచ్చి తోటి విద్యార్థులను పరీక్షించి వారికి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. హృదయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కాలేయం ఏ విధంగా పనిచేస్తాయో వివరించి, ఆహారపు అలవాట్లను అనుసరించి ఆరోగ్య జాగ్రత్తలను చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్ సుల్తానా,కరస్పాండెంట్ ఎం.ఆనంద్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన పట్టు వస్త్రాలంకరణ

**చౌటుప్పల్, జూలై 1 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ నేతాజీ యువజన సంఘం మాజీ ఉపాధ్యక్షులు గుండ్ల అశోక్ ముదిరాజ్ కుమార్తె పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు, తాజా మాజీ వార్డు సభ్యులు దేప శ్యామ్‌సుందర్ ముదిరాజ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ఈద్దుల మస్తాన్‌బాబు, యాదవ్, మాజీ ఉపాధ్య క్షులు రాచర్ల ఈశ్వర్, బుర్ర విజయ్, సభ్యులు కొయ్యడ శ్రీధర్‌గౌడ్, సిల్వేరు వెంకటేశం, ఈద్దుల బాబు యాదవ్, గుండ్ల లింగస్వామి తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి రేగు సిద్దులు సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రం ఇటీవల గట్టు భిక్షపతి అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబానికి రేగు సిద్దులు సోమవారం 50 కిలోల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎర్ర గోకుల కృష్ణ, సంధిల భాస్కర్ గౌడ్, సంగం మధు, ఎర్ర గోకుల లక్ష్మయ్య, గజ్జల రాజు, గుర్రం శ్రవణ్, గొల్లెన రవి, చింతల కిష్టయ్య, కొత్త సదాల్, కృష్ణ రమేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేగు సిద్దులను పలువురు అభినందించారు.

## విద్యుత్ షాక్‌తో మార్బుల్ వర్కర్ మృతి

**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 1 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ పట్టణంలో ఒక ఇంట్లో మార్బుల్ వర్క్ చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఒక వ్యక్తి మరణించాడు. హుజూర్‌నగర్ ఎస్ఐ జి.ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం రాయినిగూడెంకు చెందిన ఉలవలపూరి నర్సింహారావు (40) భవన నిర్మాణ కార్మికుడిగా, మార్బుల్ వర్కర్‌గా పని చేస్తుంటాడని జూన్ 29న మార్బుల్ మేస్త్రీ అయిన దారా శ్యామ్‌తో కలిసి పట్టణంలోని సుందరయ్యనగర్‌లో చింతకాయల కోటయ్య నిర్మిస్తున్న నూతన గృహంలో మార్బుల్ పనిలో భాగంగా మిషన్‌తో బండలు పాలిష్ కొడుతుండగా మిషన్ హ్యాండిల్‌కు కరెంటు సరఫరా అయి షాక్ తగిలి మిషన్ మీద పడిపోవడం జరిగిందన్నారు. వెంటనే గాయపడిన నర్సింహారావును చికిత్స నిమిత్తం హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకు వెళ్లి అక్కడ చికిత్స చేస్తుండగా సోమవారం ఉదయం చనిపోయినట్లు తెలిపారు. ఈ విషయంలో భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వైద్యాధికారిని సన్మానించిన వాసవిక్లబ్

**గరిడేపల్లి, జూలై 1 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన గరిడేపల్లిలో వాసవి,వనితక్లబ్ ల ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే ను సోమవారం ఘనంగా నిర్వహించారు. గరిడేపల్లి లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న వైద్యాధికారి నరేష్‌ను ఈ సందర్భంగా శాలువ,పూలమాలలతో వాసవిక్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్,వనితాక్లబ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ధనలక్ష్మి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతు వైద్యులు ప్రజలకు మానవరూపంలో ఉన్న భగవంతులతో సమానమని తెలిపారు. అలాంటి వృత్తిలో ఉంటు ప్రజలకు నిరంతరం సేవలందిస్తు వారి ప్రాణాలకు రక్షకులుగా నిలవటం ఎంతో అదృష్టమన్నారు. వైద్య వృత్తిలో ఉన్న డాక్టర్లు, వైద్య సిబ్బంది ఎంతో పుణ్యం చేసుకుంటే ఈఅవకాశం లభిస్తుందని అన్నారు. డాక్టర్స్‌డే సందర్భంగా వైద్య వృత్తిలో అందరికి వారు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. రోగులకు సేవలందిస్తు వైద్యులు మంచి పేరు తెచ్చుకోవాలని ఈసందర్భంగా వారు కోరారు.

# నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యం





....ఫౌండేషన్ చైర్మన్ కోడి శ్రీనివాసులు

...వైద్యులను సన్మానించిన శ్రీనివాసులు

**త్రిపురారం,1జులై,ప్రభాతవార్త:** ప్రాణం పోసేది అమ్మ,అనార్యోగం పాలైనవారికి ఔషధాన్ని ఇచ్చి పునర్జన్మను ప్రసాదించేది వైద్యుడు అని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు,గాంధీజి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో స్థానిక డాక్టర్లను ఘనంగా సన్మానించి మాట్లాడారు. అదేవిదంగా ప్రతినెల 20మంది నిరుపేదలకు గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించే నిత్యావసర సరుకుల పంపిణిని డాక్టర్లచేత పంపిణి చేయించారు. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ తమ సంపాదనలో కొంతశాతం నిరుపేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో తీసుకున్న నిర్ణయం మేరకు ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరకుల పంపిణి చేపట్టినట్లు ,భవిష్యత్తుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలను గాంధీజీ ఫౌండేషన్ తీసుకు వస్తుందని తెలిపారు. తాము నిరుపేదలకు సేవ చేస్తునే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రమేష్,నర్సింహా,రవి, వెంకట్, రాంప్రసాద్, చేనేత పరిరక్షణ సమితి అధ్యక్షులు రాపోలు ప్రభాకర్,పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి,ముషిని సమత,కోడి ప్రీతి, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్స్‌డే

*నకిరేకల్, జూలై 1, ప్రభాతవార్త*



డాక్టర్ బి.ఎన్.రాయ్ స్వచ్ఛత మనదేశంలో జూలై ఒకటో తేదీ డాక్టర్స్ డే సంబరాలు జరుపుకుంటామని, భారత విద్యా రంగానికి అమూల్యమైనవి బెంగాల్ ముఖ్యమంత్రిగా వైద్య విద్యాలయాలను మిక్కిలి వృద్ధిచేశారు నకిరేకల్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రకాష్ రావు పేర్కొన్నారు. సోమవారం నకిరేకల్ ప్రభుత్వ వైద్యశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ లైన్స్ క్లబ్ నవ్య.ప్రభుత్వ వైద్యశాలలో లెన్త్ క్లబ్ నకిరేకల్ లైన్స్ క్లబ్ నవ్య నకిరేకల్ సంయుక్తంగా నిర్వహించిన డాక్టర్స్ డే సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ అధ్యక్షులు బిచ్చనేపల్లి ప్రకాశరావు లైన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ నవ్య అధ్యక్షురాలు లైన్ నెమరుగుమ్ముల రమాదేవి,లైన్స్ క్లబ్ నకిరేకల్ కార్యదర్శి జెర్సీ ఉప్పల వెంకటరమణ, చార్టర్ ప్రెసిడెంట్ కందాల పాపిరెడ్డి ,డిసి.లు సూర్యకుమార్,బి.కృష్ణమూర్తి, ఎం.రామ్మోహన్రావు కోటగిరి రమేష్, కందాల నారాయణరెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ లైన్ బ్రహ్మదేవర రమేష్ ,సభ్యులు వర్గంతో నారాయణరెడ్డి ,ఎల్లపు.పురెడ్డి యాదగిరిరెడ్డి ,ఉపాధ్యక్షులు రేపాల సతీష్, దుస్స సత్యనారాయణ నవ్యక అధ్యక్షురాలు ఎన్ రమాదేవి, కార్యదర్శి కోశాధికారి రఘునమ్మ, సభ్యురాలు అనిత, మంజుల, శోభా రెడ్డి, పాస్ట్ అధ్యక్షురాలు పాల్గొన్నారని లయన్స్ కోశాధికారి శివకోటి తెలిపారు.

# ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

### పరీక్షలు వాయిదా వేయాలని విద్యార్థుల ఆందోళన

*నార్కట్‌పల్లి, జులై 1 ప్రభాతవార్త*




ఎంతో కాలంగా ప్రభుత్వ ఉద్యోగాల కోసం అహర్నిశలు శ్రమిస్తూ చదువుకుంటూ సన్నద్ధం అవుతున్న సమయంలో పిజి రెండవ సంవత్సరం పరీక్షల సమయంలోనే డిఎస్సీ, గ్రూప్2, సెట్, నెట్ పరీక్షలు ఉండడంతో పిజి పరీక్షలను వాయిదా వేయాలని ఎన్ని మార్లు రిజిస్ట్రార్‌కు విన్నవించుకున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మహాత్మాగాంధి విద్యార్థులు సోమవారం భారీ ఎత్తున ఆందోళనకు దిగారు.తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బోమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల పట్ల వివక్షత చూపిస్తుందని, ఇంచార్జ్ విసి నవీన్ మిట్టల్,నల్లగొండ జిల్లా మంత్రి తక్షణమే యునివర్సిటీలోని సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.విషయం తెలుసుకుని ఘటనా స్థలానికి చేరుకున్న నార్కట్‌పల్లి ఎస్సై తమపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, ఇది తమ భవిష్యత్తును నాశనం చేయడానికి చేస్తున్న కుట్ర అని వారు భయాందోళణలను వ్యక్తం చేశారు.యునివర్సిటీకి చెందిన దాదాపు 1000 మంది విద్యార్థులు ఆందోళణలో పాల్గొన్నారు.

# ప్రకృతి ప్రసాదించిన ఆహారాన్ని మానవులు భుజించాలి

:డా॥ రామచంద్రరావు

*చౌటుప్పల్, జూలై 1 ప్రభాతవార్త*

ప్రకృతి ప్రసాదించిన ఆహారాన్ని మానవులు భుజించాలని, జంతువులను ఆహారంగా భుజించడం మానవ సంస్కృతి కాదని ప్రముఖ నేచురోపతి వైద్యులు డా॥కెవి.రామచంద్రరావు అన్నారు. జాతీయ వైద్య దినోత్సవంను పురస్కరించుకుని స్థానిక ట్రినిటీ పాఠశాల యాజమాన్యం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని పలు అంశాలపై విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన వంద మంది విద్యార్థినీ, విద్యార్థులు రామచంద్రరావు, డా॥పద్మ, గాంధీ గ్లోబల్ సంస్థల చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి, కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి లాంటి విద్యావేత్తల సమక్షంలో వారి తల్లిదండ్రుల సమక్షంలో తాము సైతం డాక్టర్లము అవుతామని వైద్యుల వేషదారణలో ప్రతిన బూనారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు రామచంద్రరావును ఘనంగా సత్కరించారు. వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ కెవిబి కృష్ణారావు, ప్రిన్సిపల్ మంజుల, గాంధీ గ్లోబల్ ట్రస్టు మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య రాజు, మహిళా మండలి అధ్యక్షురాలు రాధిక, కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, పోలోజు శ్రీలత, బొబ్బిళ్ల సంధ్య, చింతల రజిత, రాణి తదితరులున్నారు.



# ఘనంగా డాక్టర్స్‌డే

*చండూరు,1జులై,ప్రభాతవార్త:*

డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం ఆర్ఎంపిల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగిళ్ల నరసింహను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తే వైద్యుడు పునర్జన్మనిస్తాడని అన్నారు.ఈ కార్యక్రమంలో అబ్బనబోయిన అంజయ్య, బోయపల్లి రాములు,బొడ్డు ముత్తయ్య, నారబత్తుల విశ్వనాథం, కర్నాటి వెంకటేశం,సోమ కృష్ణయ్య, మాదగోని ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్య కార్మికుల సమ్మె

*చండూరు,1జులై,ప్రభాతవార్త:*




చండూరు మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడంలేదనంటూ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ముందు నిరవధిక సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్టాడుతూ తమకు వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు అన్నేపర్తి చిన్న వెంకన్న, కార్యదర్శి కత్తుల సైదులు,ఉపాధ్యక్షుడు నల్లగంటి లింగస్వామి, కోశాధికారి నాగరాజు, కలమ్మ, చంద్రమ్మ,అలివేలు, రమణమ్మ, యాదయ్య, రమేష్, ముత్తమ్మ, జంగయ్య, రజిత, బక్కమ్మ,దానయ్య,పాల్గొన్నారు.

# డిండిలో అధికారుల సందర్శన

### ప్రజావాణిలో దరఖాస్తులపై ఆరా

*డిండి, జూలై 1,ప్రభాతవార్త*



ప్రజావాణిలో భాగంగా డియన్‌టి కాలనీ సమస్యలపై ప్రజలు ఇచ్చిన వినతి పత్రానికి స్పందించిన డిండి మండల ఎంపీడీఓ డానియల్, గ్రామ పంచాయతీ సెక్రటరీ జంగయ్యతో కలిసి కాలనీని సందర్శించారు. ఈసందర్భంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి వారిని సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ వాసులు లేవనెత్తిన సమస్యలపై సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

# వైద్యవృత్తి అత్యంత పవిత్రమైనది

*నార్కట్‌పల్లి, జులై 1 ప్రభాతవార్త*



అత్యవసర సమయంలో అవసరమైన చికిత్సను అందించి ప్రాణాలను కాపాడే వైత్య వృత్తి ఎంతో పవిత్రమైనదని ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు ఆర్ఎంపి ఏ 1277/97 జిల్లా గౌరవ అధ్యక్షుడు పాలువాయి భాస్కర్‌రావు అన్నారు.సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా నార్కట్‌పల్లి మండల కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయి మాట్లాడారు.గ్రామీణ వైద్యులు, మెడికల్ షాపుల పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ గతంలో ప్రభుత్వం నిర్వహించిన కమ్యూనిటీ పారా మెడిక్స్ శిక్షణను పూర్తి చేసిన వారికి ధృవీకరణ పత్రాలను అందజేయడంతో పాటు మిగిలిన వారికి శిక్షణ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు చంద్రమౌళి, కృష్ణమూర్తి,పాల్వాయి భాస్కర్‌రావు, నారాయణ, పాల్వాయి ప్రసాద్, పద్మ, యాదిరెడ్డిలను సన్మానించి డాక్టర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సరాబు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎస్సీ మోర్చా ఇంచార్జిగా మాస శ్రీనివాస్ నియామకం

చిట్యాల, జులై 1, (ప్రభాతవార్త):



యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా ఇంచార్జిగా మాస శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మాస శ్రీనివాస్ మాట్లాడుతూ యాదాద్రి జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా ఇంచార్జిగా నియమించిన బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, నియామకానికి సహకరించిన ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, కుమ్మరి శంకర్, క్రాంతి కిరణ్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ అనుమతులను రద్దు చేయాలి

చిట్యాల, జులై 1, (ప్రభాతవార్త):



ప్రైవేట్ పాఠశాలలో ప్రైమరీ విద్యకు ఇచ్చినటువంటి అనుమతులు రద్దు చేయాలని కోరుతూ మండల అంగన్వాడీ టీచర్లు ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి పత్రం అందజేశారు. ప్రైవేట్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్య అనుమతులతో అంగన్వాడీలకు విద్యార్థులు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్లు, ఆయాల పోస్టులు భర్తీ చేయాలని వినతి ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య యాదవ్, అంగన్వాడీ టీచర్లు దాడి అరుణ, అపర్ణ, బుజ్జమ్మ, జ్యోతి, శోభారాణి, కృష్ణవేణి, ధనమ్మ, లలిత, నాగరాణి, జ్యోతి, జానకమ్మ, ధనలక్ష్మి, తదితరులు ఉన్నారు.

## ప్రజావాణిలో 32 దరఖాస్తులు

చిట్యాల, జులై 1, (ప్రభాతవార్త):



చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 32 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. స్థానిక మున్సిపాలిటీకి చెందిన దరఖాస్తులు మూడు రాగా, మండలంలోని మిగతా గ్రామాల నుండి తిరుతని దరఖాస్తులు వచ్చాయి. అందులో రెవిన్యూకి సంబంధించి 25, ప్రజాపాలన పెన్షన్ సంబంధించినవి ఏడు దరఖాస్తులు ఉన్నట్లు వివరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయలక్ష్మి, మున్సిపల్ మేనేజర్ ఫాతిమా, మండలంలోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

చిట్యాల, జులై 1, (ప్రభాతవార్త):



చిట్యాల మున్సిపాలిటీలో 2వ వార్డు సుందరయ్య కాలనీకి చెందిన పొన్నాల మంగమ్మ మనవడు ఆరోగ్య పరిస్థితి బాగోలేదని తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం రూ. 10వేలు ఆర్థిక సహాయం పంపించారు. అట్టి డబ్బును మంగమ్మ కుటుంబ సభ్యులకు సోమవారం జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మాజీ ఎంపిటిసి ఎద్దులపురి కృష్ణలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోనేటి కృష్ణ, ఏర్పుల పరమేష్, సాగర్ల గోవర్ధన్, బొబ్బలి రామ్‌రెడ్డి, ఎల్ల మల్లేష్, కొనసం అశోక్, గుంటోజు శ్రీనివాస్‌చారి, సిలువేరు శేఖర్, పీట్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేతేపల్లిలో ప్రజావాణి

కేతేపల్లి, జులై 01, (ప్రభాతవార్త):



కేతేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి 19 దరఖాస్తులు స్వీకరించామని అధికారులు తెలిపారు. 18 దరఖాస్తులు రెవిన్యూకు సంభందించినవి కాగా ఒక దరఖాస్తు మండల పరిషత్‌కు సంబంధించినదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ వెంకటేశ్వర్లు, యంపిడివో బి. శ్రీనివాస్‌రావు, వ్యవసాయ అధికారి బి. పురుషోత్తం, మండల వైద్యాధికారి అర్చన, ఏపిఒ టి. సురేందర్, పిఆర్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, జులై 01, (ప్రభాతవార్త):



చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లెంల గ్రామానికి చెందిన నకిరేకంటి మారయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం ఆగ్రామ మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్ మృతుడి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే రూ. 5వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆయన వెంట పామనగుళ్ళ బుచ్చిరాములు, నకిరేకంటి లింగయ్య, నకిరేకంటి శ్రీను, బత్తుల వెంకటేశం, నకిరేకంటి రాజు తదితరులు ఉన్నారు.




## ప్రభుత్వ భూములపై సేద్యం చేస్తున్న రైతాంగానికి పట్టాలు ఇచ్చేందుకు కృషి చేయాలి

: నూనె వెంకటస్వామి



**కేతేపల్లి, జులై 01, ప్రభాతవార్త:** రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధరణి పోర్టల్ సమస్యల పరిష్కారంతోపాటు రాష్ట్రంలో ప్రభుత్వ భూములపై సేద్యం చేస్తూ సుధీర్ఘకాలంగా పట్టాలు పొందని రైతులకు వెంటనే భూమి యాజమాన్య హక్కులు ఇచ్చే విధంగా ప్రభుత్వ పాలన సాగేవైపు కేంద్రీకరించాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనెవెంకటస్వామి డిమాండ్ చేశారు. సోమవారం కేతేపల్లి మండలం బొప్పారంలో జరిగిన భూ సాధన కమిటి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణిలో వస్తున్న సమస్యలపై దృష్టి సారించాలని దాంతోపాటు ప్రభుత్వ భూములపై సేద్యం చేస్తూ ఎటువంటి పట్టా హక్కులు రాని దళిత గిరిజన బిసి సామాజిక తరగతులకు చెందిన రైతాంగానికి భూ యాజమాన్య హక్కులు ఇచ్చే వైపున కేంద్రీకరించి ప్రభుత్వ పాలన సాగించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో భూ సాధన సమితి నాయకులు అక్కినపల్లి సోమయ్య, అనంతుల వెంకటమ్మ, గుండె లింగయ్య, దుర్గం రామనర్సయ్య, దుర్గం రమేష్, బట్ట సైదులు, నాగయ్య పాల్గొన్నారు.

## చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి


చిట్యాల రూరల్, జులై 01, (ప్రభాతవార్త):



చిట్యాల మండలం వెలిమినేడు శివారులోని జాతీయ రహదారి నుండి పిట్టంపల్లి గ్రామానికి వెళ్ళేదారిలో హిండిస్ పరిశ్రమ సమీపంలో పలుచోట్ల రోడ్డు వెంట ఉన్న చెట్లను సోమవారం నరికి వేశారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఏపుగా పెరిగాయనే చెట్లు నరికివేసినట్లు తెలుస్తోంది. ఏపుగా పెరిగినచెట్లను జేసిబితో పూర్తిగా తొలగించి రోడ్డు ప్రక్కన పడవేశారు. దీంతో ఇప్పటికే తమ గ్రామం చుట్టు ప్రక్కల పలు రసాయన పరిశ్రమల నుండి వెలువడుతున్న కాలుష్యంతో ఇబ్బందులు పడుతుంటే పెరిగి ఉన్న చెట్లను మొదలుతో సహా జేసిబిలతో తొలగించారని ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ మెట్టు పరమేష్ యాదవ్ పేర్కొన్నారు. చెట్లు ఏపుగా పెరిగినట్లయితే కొమ్మలను తొలగిస్తే సరిపోయేదని, కానీ చెట్లను పూర్తిగా తొలగించడం సరైంది కాదన్నారు. చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

## ధర్మయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన ఎమ్మెల్యే

**నార్కట్‌పల్లి, జులై । ప్రభాతవార్త**



మండలం లోని అమ్మనబోలు గ్రామానికి చెందిన గంపకంటి ధర్మయ్య అనారోగ్యంతో మృతిచెందారు. నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు. సోమవారం ధర్మయ్య మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## నిబంధనలకు విరుద్ధంగా స్పౌజ్ వినియోగం

**చిట్యాల రూరల్, జులై 01, ప్రభాతవార్త:** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నిబంధనలకు విరుద్ధంగా స్పౌజ్‌ను వినియోగించుకొని ఇటీవల బదిలీపై వచ్చిన స్కూల్ అసిస్టెంట్ ఏ.వెంకటరెడ్డి బదిలీని వెంటనే రద్దు చేయాలని టిఎస్‌యూటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండి ఖుర్షీద్ మియా, ప్రధాన కార్యదర్శి వెంకులు, కార్యదర్శులు ఏడుకొండలు సోమవారం వేర్వేరు ప్రకటనల్లో జిల్లా అధికారులను కోరారు. నిబంధనలు పాటించకుండా బదిలీ జరిగిన దానిపై జిల్లా విద్యాశాఖాధికారి తగిన విచారణ చేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిబంధనలు పాటించకుండా స్పౌజ్‌ను వినియోగించుకోవటంతో అర్హులైన ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# పిఆర్‌టియు ప్రత్యేక చొరవతోనే ప్రమోషన్లు బదిలీలు

## త్వరలోనే ఎంఈఓ, జెల్, డైట్ లెక్చరర్ల పోస్టుల భర్తీ

## ఆ త్రిమూర్తులు క్రమశిక్షణ గల ఉపాధ్యాయులు, నాయకులు

## మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్

**రాజాపేట ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల ప్రక్రియను నిర్వహించిన ఘనత కేవలం పిఆర్‌టియుకే దక్కిందని, త్వరలోనే ఎంఈఓ, జేఎల్, డైట్ లెక్చరర్ల పోస్టుల భర్తీ ప్రక్రియ జరగనుందని, మరో ఆరు నెలల్లో పదోన్నతుల ప్రక్రియ జరగనుందని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. రాజాపేట మండల కేంద్రంలో మీనాక్షి ఫంక్షన్ హాల్‌లో రాజాపేట ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి ఉద్యోగ విరమణ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పిఆర్‌టియు అనే సంఘం అధికార పార్టీతో కలిసి ఉండి ఉపాధ్యాయుల, పాఠశాలల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు.

జీవోలను వెతికి మొత్తం ముందు నుంచి ఉపాధ్యాయులకు సేవలు చేయనుందన్నారు. రాజాపేట మండలం పిఆర్టియు టీచర్లకు వర్క్ షాప్ అని, త్రిమూర్తులుగా పిలవబడే మూల స్తంభాలు అయిన బల దామోదర్, వంచ ఉపేందర్ రెడ్డి, బూరుగు మహేందర్ రెడ్డిలు అటు ఉపాధ్యాయుల లోకానికి, ఇటు పిఆర్‌టియు సంఘానికి ఎంతో సేవ చేశారని, క్రమశిక్షణ గల నాయకులని కితాబిచ్చారు. త్రిమూర్తులకు ముందు త్రిమూర్తులకు తర్వాత అన్నట్లుగా రాజాపేట మండల పరిస్థితి ఉందని, ఆ ముగ్గురి స్థానాలను భర్తీ చేసే ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందని, వారి ఉద్యోగ వవిరమణ తర్వాత కొత్త ఉపాధ్యాయులు ఆ ముగ్గురి మాదిరిగా సంఘ భాధ్యతలు చేపట్టాలని కోరారు. సంఘం నాది అన్నట్లుగా ఆ ముగ్గురు పనిచేశారని బల్ల దామోదర్, పంచ ఉపేందర్ రెడ్డి, బోర్డు మహేందర్ రెడ్డిలను ఉద్దేశించి ప్రశంసించారు. పిఆర్‌టియు పెద్దలం ఆరుగురం కలిసి వెళ్లి ముఖ్యమంత్రికి ఉపాధ్యాయ విద్యాశాఖ సమస్యల గురించి వివరించగా త్వరలోనే పెండింగహ సమస్యలన్ని పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు. అందులో భాగంగానే 20వేల ఉపాధ్యాయులకు పదోన్నతులు 40 వేల ఉపాధ్యాయులకు బదిలీలు 1.05 లక్షల పోస్టుల స్థానచలన ప్రక్రియ జరిగినట్లు వివరించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంకు దగ్గరగా పిఆర్టియు సంఘం ఉంటుందన్నారు. పెండింగ్ బిల్స్ త్వరలోనే పూర్తిచేసినట్లు ఆయన హామీ ఇచ్చారు. 223 జీవో రద్దు, 302 జీవో పునరుద్ధరణ జరగనుందన్నారు. రాజాపేట మండలంలో పిఆర్టియు పూర్వ వైభవం కొనసాగేలా ప్రతి సంఘ సభ్యునిపై ఉందని రాజాపేట అంటే తనకెంతో అభిమానమని పూల రవీందర్ అన్నారు.





# సమస్యలను వెంటనే పరిష్కరించాలి : అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావు




**మిర్యాలగూడ, జూలై 1 ప్రభాతవార్త**


ప్రజావాణిలో వచ్చిన మండలస్థాయి సమస్యలపై అధికారులు వెంటనే పరిష్కరించాలని నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.పూర్ణచందర్‌రావు అదేశించారు. సోమవారం స్థానిక మండల పరిషత్‌హాల్‌లో నిర్వహించిన మిర్యాలగూడ మండలస్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇక్కడ పరిష్కారం కానీ సమస్యలను జిల్లాస్థాయిలో పరిష్కరిస్తారన్నారు. ప్రజావాణిలో అసరా పెన్షన్ల కోసం 16, గృహజ్యోతి పథకానికి 1, ఇంటి పట్టా సర్టిఫికెట్‌కు 1, భూమికి సంబంధించిన 2, భూమి సర్వేకై 1, సదరం సర్టిఫికెట్ కోసం ఒక దరఖాస్తు వచ్చిందని స్థానిక ఎంపిడిఓ శేషగిరిశర్మ, తహశీల్దార్ హరిబాబు, స్పెషల్ డాక్టర్ జూలకంటి వెంకటేరెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిబాబు, ఎంపిడిఓ శేషగిరిశర్మ, అర్ఐ సత్యనారాయణ, ఎపిఎం కృష్ణమూర్తి, ఎఇ ఉమాదేవి, మండల పశువైద్యాధికారిణి నాయిని దుర్గారమాదేవి, విద్యుత్ ఎఇ అమర్‌సింగ్‌నాయక్, ఎఓ గుర్రం సరిత, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు చందర్‌నాయక్, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

# అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి: ప్రభుత్వ విప్

**ఆలేరు ప్రభాతవార్త:**

అధికారులు ప్రజలకు జవాబు దారీగా ఉండాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఎంపీపీ గంధమల్ల అశోక్ అధ్యక్షతన జరిగిన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరితగతిన ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. తాగునీటి కల్పన పనుల కోసం నియోజకవర్గానికి రూ.4కోట్లు మంజూరయ్యాయని, ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. బోరు మోటార్లు, ట్యాంకులకు మరమ్మత్తుల లాంటి పనులను సత్వరం చేయించాలన్నారు. పాఠశాలల్లో వసతుల కల్పన కోసం రూ.11.2కోట్లతో చేపట్టిన పనుల్లో చాలా పనులు అసంపూర్తిగా ఉండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పదిహేను రోజుల్లో పనులన్నింటినీ పూర్తి చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సమావేశ అనంతరం మండల పరిషత్తు ఆవరణలో మొక్కను నాటారు. ఈనెల 4తో పదవీ కాలం ముగియున్న నేపథ్యంలో ఎంపీపీ అశోక్, వైస్ ఎవంపీపీ లావణ్య, ఎంపీటీ సభ్యులను సన్మానించారు. అనంతరం శారాజపేటలో పశువైద్యశాల భవనాన్ని, కొలనుపాక జంగాల కాలనీలో సామాజిక భవనాన్ని ప్రారంభించారు. తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఎంఎ.ఏజాజ్, మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ముదిగొండ శ్రీకాంత్, కర్రె అజయ్, పర్రె రమేష్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.=



# బిఆర్ఎస్ పాలనలోనే విద్యుత్‌రంగం సంక్షోభం

## విచారణకు మాజీమంత్రి జగదీష్‌రెడ్డి హాజరవ్వాలి

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ధ్వజం



**కట్టంగూర్, జూలై 1, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టిన ఘనత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డిలకే దక్కుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శించారు. ఆదివారం కట్టంగూర్ మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడారు. విద్యుత్ సంస్థల నిర్వహణ, కొనుగోలు విషయంలో మాజీ సీఎం, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి అవకతవరలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. గడిచిన పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సంస్థలు నిర్వహణ, విద్యుత్ కొనుగోలు విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.80వేల కోట్లు అప్పు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా చెప్పిందని గుర్తుచేశారు. ఈచర్చలో భాగంగా మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి విద్యుత్ కొనుగోలు చత్తీస్‌ఘడ్ నుంచి చట్టప్రకారం జరిగిందని, ఏమైన ఆవినీతి జరిగిందని భావిస్తే జ్యుడిషియల్ విచారణ ఆదేశించమని చెప్పింది ఆయనే అన్నారు. మాజీ మంత్రి కోరిక మేరకే కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ నర్సింహారెడ్డి కమీషన్ ఏర్పాటు చేయటం జరిగిందని వీరేశం తెలిపారు. మాజీ మంత్రి నిజాయితీ పరుడైతే చత్తీస్‌ఘడ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం సక్రమమే అని కమిషన్ ముందు చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బీఆర్ఎస్ హాయాంలో సబ్‌స్టేషన్‌లోవున్న లాగ్‌బుక్ తీసి చూస్తే 12గంటలకు మించి విద్యుత్‌ను ఇవ్వడంలేదని తేలిందని, దీంతో అట్టి లాబ్‌బుక్‌లను మాయం చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వందేదనన్నారు. మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి విచారణకు హాజరై తన నిజాయితిని నిరూపించుకోవాలని వీరేశం డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మాజీ మండలపార్టీ అధ్యక్షులు వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బెజవాడ సైదులు, దార బిక్షం, బూరుగు శ్రీను, ఆకుల కృష్ణ, రవీందర్‌రెడ్డి, సోమగాని రామకృష్ణగౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, బండారు ఆనంద్, కాపుగంటి నరేష్, దండెంపల్లి వెంకన్నగౌడ్, అయితగోని సైదులుగౌడ్, శ్రీకాంత్, మద్దెల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**

భువనగిరి మండల పరిధిలోని హన్మపురం, బస్వపురం, ముత్తిరెడ్డిగూడెం, అనాజీపూర్ గ్రామాలలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం గ్రామాల వారీగా ప్రారంభించిన పలు అభివృద్ధి పనులు.. హన్మపురం మదిర కుర్మగుడెం గ్రామంలో బీసీ కమిటీ హాల్, ప్రహారీ గోడ, బస్వపురం గ్రామంలో ఫంక్షన్ హాల్, ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గది, డ్రైనింగ్ హాల్ ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో కిచెన్ హాల్, అనాజిపురం గ్రామంలో సిసి రోడ్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని, గ్రామాలలో ఉన్న సమస్యలు గుర్తించి పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముద్దిరెడ్డిగూడెంలో ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ గౌడ్ ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, వైస్ ఎంపీపీ సంజీవరెడ్డి, ఎలిమినేటి కృష్ణారెడ్డి, జెడ్పిటీసీ సభ్యుడు సుబ్బూర్ బీరు మల్లయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధవహించాలి



అదనపు కలెక్టరన పూర్ణచందర్

**త్రిపురారం,1జులై,ప్రభాతవార్త:** ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున వైద్యారోగ్య సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పరిసరాల పరిశుభ్రత,పారిశుధ్యంపై ప్రజలను చైతన్యం చేస్తూ వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచందర్ అన్నారు. సోమవారం స్థానిక రైతువేదికలో నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలోఆయన పాల్గొని ధరఖాస్తుల స్వీకరణ, అందుకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించిరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పాలనాధికారి మొదటి సారిగా జిల్లాలోనే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యల పరిష్కారం కొరకు వచ్చే ఆర్జీదారులు సంయమనం పాటించి తమ సమస్యలను ఆర్జీల ద్వారా అధికారులకు తెలియజేయాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తూ నీరు నిలువ లేకుండా చూడాలని, దోమల నివారణకు ఫాగింగ్ మిషన్లు వినియోగించి మందులను స్ప్రే చేయాలన్నారు. ఆర్జీదారులు తమ ధరఖాస్తులకు సంబంధించిన రసీదులను పొంది, నిర్ణీత కాలవ్యవధిలోగా సమస్య పరిష్కారం కాకుంటే జిల్లా స్థాయి ప్రజావాణిలో ప్రస్తావించాలన్నారు. ఆర్జీదారుల సౌకర్యార్థం ప్రతి గురువారం గ్రామస్థాయి ప్రజావాణి నిర్వహిస్తున్నందున ఆ కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. అందుకు అవసరమైన నిధుల లభ్యత స్థానికంగా అందుబాటులో లేకుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు.తమ పరిధిలో పరిష్కారం అయ్యే సమస్యలను వెంటనే అక్కడికక్కడే పరిష్కరించాలన్నారు. మండల స్థాయి ప్రజావాణిలో రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన ధరఖాస్తులు అందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి.శ్రీనివాసరావు,ఇన్చార్జి ఎంపిడివో విజయకుమారి, తహసీల్దార్ గాజుల ప్రమీల, ఇంచార్జ్ ఎంపివో కోడిరెక్క రాజేందర్,ఏవో పార్వతి చౌహాన్, మండల వైద్యాధికారులు డాక్టర్ శంకర్, ప్రియాంక, ఏఈలు గార్లపాటి వెంకటరెడ్డి, నాగేళ్ల రవీందర్‌రెడ్డి,బోడ మోహన్‌గాంధీ, నరేష్, ప్రవీణ్,మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎస్.శశికళ,ఏపిఎం ఎస్.అశోక్‌కుమార్, ఏపివో శ్యామల, ఎంఆర్ఐ గుండెబోయిన సైదులుయాదవ్, ఏఈవోలు నాగరాజు, ఎల్.స్వాతి, క్రాంతి,స్వాతి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య





**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 1 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీలకు దుస్తులు పంపిణీ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కౌన్సిలర్ గాయత్రి భాస్కర్‌లు పాల్గొని వారికి అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కృషి చేస్తుందనా న్నరు. పాఠశాలలో చదివిన విద్యార్థులకు మంచి ఫలితాలు రావడం పట్ల హర్షం వ్యక్తం చే శారు. తమ వంతుగా పాఠశాల అభివృద్ధికి అవసరమైన పారిశుధ్యం , మౌలిక సదుపాయాల కల్పనకు సహకరిస్తామనా న్నరు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లతీఫ్, టీచర్లు జనార్ధన్‌రెడ్డి, జయప్రద, జానీబేగం, శైలజ, మాధవి, షబానా, రజిత, అభిలాష, బాలసాయిలక్ష్మి, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాల్వల్లో పూడికతీత పనులకు మున్సిపల్ కౌన్సిల్ అమోదం

## మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ భార్గవ్



**మిర్యాలగూడ, జూలై 1 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో రెండు ప్రధాన మురుగుకాల్వల్లో పూడికతీత పనులు సుమారు రూ.30లక్షల వ్యయంతో చేపట్టేపనులకు కౌన్సిల్ సమావేశంలో అమోదించారు. సోమవారం కార్యాలయ సమావేశంహాల్‌లో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో కమిషనర్ ఎండి యూసుఫ్ మిర్యాలగూడ బైపాస్ రోడ్డు నందిపాడ్ శివారు నుండి ఓహెచ్ఎస్ఆర్ గీతామందిర్ వరకు రూ.5లక్షలు, ఓహెచ్ఎస్ఆర్ గీతామందిర్ నుండి బంగారుగడ్డ వరకు రూ.5లక్షలు, విటిథియేటర్ వంతెన నుండిరాంనగర్ వంతెన నుండి హిందూ స్మశానవాటిక వరకు రూ.5లక్షల వ్యయంతో ప్రధాన మురుగు కాల్వల్లో పూడికతీత, హనుమాన్‌పేట వంతెన వరకు రూ.5లక్షలు, వంతెన నుండి ముత్తిరెడ్డికుంట వంతెన వరకు రూ.5లక్షల వ్యయంతో మురుగు కాల్వల్లో పూడికతీత పనులు చేపట్టేందుకు ఏజెండాలపై ప్రతిపాదించగాసమావేశంలో చర్చించారు. పనులు చేపట్టేందుకు అమోదం తెలిపారు. మిర్యాలగూడ బైపాస్‌రోడ్డుపై 4 డ్రైవర్ల మంజూరు చేయడం పట్ల భార్గవ్ హర్షం వ్యక్తం చేశారు.అర్అండ్‌బి మంత్రి కె.వెంకటరెడ్డి, ఎంపి రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పారిశుధ్య పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని,చిన్న చిన్న మురుగు కాల్వల్లో కూడా శుభ్రం చేయడం మరిచారని బిఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ ఎండి ఇలియాస్ ఆరోపించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లుతిరునగరు నాగలక్ష్మిభార్గవ్, మల్గం రమేష్, అమృతం దుర్గాసత్యం, ఉదయ్‌భాస్కర్‌గౌడ్, ఎంఎ సలీం, కుర్రా చైతన్య, సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు, సాదేఖబేగంఖాదర్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ కౌన్సిలర్లు సమావేశానికి హాజరుకాలేదు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు 8మంది,కాంగ్రెస్‌లోకి మారిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు 12మంది, బిజెపికి చెందిన ఒకరు హాజరయ్యారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

– మండల ప్రత్యేక అధికారి నాగిరెడ్డి



**నిడమనూరు, జూన్ 27, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలు పరిష్కరించాలని మండల ప్రత్యేక అధికారి నాగిరెడ్డి అన్నారు. సోమవారం నిడమనూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి, పథకాల అమలుకు ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రజలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రజల రషీద్ ప్రతి ఫిర్యాదుకు రషీద్ ఇవ్వాలన్నారు. ఫిర్యాదుపై స్పష్టంగా తెలియజేయాలని అయన పేర్కొన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో 48 దరఖాస్తులు వివిధ సమస్యలపై వచ్చినట్లు ఎంపీడీవో వెంకటేశం తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఏవో ముని, కృష్ణయ్య, ఎంపీవో లక్ష్మినారాయణ, ఏపీవో శ్రీనివాస్, మోగ్యానాయక్, ఏఈ ప్రవీన్, రాధాకృష్ణ, సంజయ్, అధికారులు తదితరులు ఉన్నారు.

# అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి: ప్రభుత్వ విప్



**ఆలేరు ప్రభాతవార్త:** అధికారులు ప్రజలకు జవాబు దారీగా ఉండాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఎంపీపీ గంధమల్ల అశోక్ అధ్యక్షతన జరిగిన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరితగతిన ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. తాగునీటి కల్పన పనుల కోసం నియోజకవర్గానికి రూ. 4కోట్లు మంజూర య్యాయని, ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. బోరు మోటార్లు, ట్యాంకులకు మరమ్మతుల లాంటి పనులను సత్వరం చేయించాలన్నారు. పాఠశాలల్లో వసతుల కల్పన కోసం రూ.11.2కోట్లతో చేపట్టిన పనుల్లో వాలా పనులు అసంపూర్తిగా ఉండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పదిహేను రోజుల్లో పనులన్నింటినీ పూర్తి చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సమావేశ అనంతరం మండల పరిషత్తు ఆవరణలో మొక్కను నాటారు. ఈనెల 4తో పదవీ కాలం ముగియున్న నేపథ్యంలో ఎంపీపీ అశోక్, వైస్ ఎంపీపీ లావణ్య, ఎంపీటీ సభ్యులను సన్మానించారు. అనంతరం శారాజీపేటలో పశువైద్యశాల భవనాన్ని, కొలనుపాక జంగాల కాలనీలో సామాజిక భవనాన్ని ప్రారంభించారు. తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఎం.ఏ.ఏజాజ్, మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ముదిగొండ శ్రీకాంత్, కర్రె అజయ్, పర్రె రమేష్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి ప్రజల నుండి అనూహ్య స్పందన

## మండల స్థాయిలో పరిష్కారం కానివే జిల్లా స్థాయికి – కలెక్టర్

**నార్కట్‌పల్లి, జులై 1 ప్రభాతవార్త**

ప్రజా సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కారం కావాలన్న ఉద్దేశ్యంతో గత సోమవారం మొదటిసారిగా మండల స్థాయిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించడంతో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని పటిష్టం చేసేందుకు నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.సోమవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయి ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించి అధికారులకు తగిన సూచనలను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే వారం నుండి దరఖాస్తులను జిల్లా స్థాయిలో స్వీకరిస్తామని , విద్య, వైద్యం, అత్యవసర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు సమర్పించవలసి ఉంటుందని, మండల స్థాయిలో ఫిర్యాదులు సమర్పించి 15 రోజులైనా పరిష్కారం కానివి మాత్రమే జిల్లా స్థాయికి రావాలని ఆయన పునరుద్ఘటించారు.భూములు , ధరణికి సంబంధించి ఫిర్యాదులు మండల స్థాయిలో సమర్పించాలని సూచించారు.దీనిని దృష్టిలో ఉంచుకుని ఫిర్యాదులను సమర్పించాల్సిందిగా ఆయన కోరారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 16 అర్జీలు అందాయని, అందులో రెవెన్యూ సంబంధించి 13, ఇతరములు 3 రాగా వాటిని నిర్ణీత గడువులోపల పరిష్కరించాలని సంబంధిత మండల స్థాయి అధికారులను ఆదేశించారని మండల ప్రజాపరిషత్ కార్యాలయ అధికారులు తెలిపారు.అనంతరం అధికారులతో మాట్లాడుతూ వచ్చే గురువారం నుండి అన్ని గ్రామపంచాయితీలలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఆయా అర్జీలను నిర్ణీత గడువులోపల పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎంపిఓ, అన్ని మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక జాతరలు

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ,జూలై 1 ప్రభాతవార్త

జాతరలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబాలని వాటిని భవిష్యత్ తరాలకు అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)అన్నారు. సోమవారం దామరచర్ల మండలం దిలావర్‌పురం గ్రామంలో జరిగిన గంగదేవజాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలుపాడి పంటలు చల్లంగా ఉండాలని కోరుతూ ప్రతి ఏటా జాతరలు జరుపుకోవడం ఆనవాయితీగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్ర



మంలో ఎంపిటిసిలఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జం సాయి, పూజారి గంధం సైదులుయాదవ్, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఆత్మగౌరవ కవాతు జయప్రదం చేయాలి

మిర్యాలగూడ, జూలై 1 ప్రభాతవార్త



ఈనెల 7న నిర్వహించనున్న మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంభయ్య మాదిగలకు పిలుపునిచ్చారు. సోమవారం దామరచర్ల మండలకేంద్రంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎంఎస్పి మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి మచ్చ ఏడుకొండలు, ఎంఆర్‌పిఎస్ ఇంచార్జి నాగరాజులతో కలిసి మాట్లాడారు. ఉపకులాలకు రిజర్వేషన్ ఫలాలు అందించనున్న లక్ష్యంతో మంద కృష్ణమాదిగరిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి 30 ఏళ్ల అవుతున్న సందర్భంగా ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకోవాలన్నారు. గ్రామస్థాయిలో దిమ్మెలు నిర్మించిజెండాలు ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకారపు గోపాల్, కోట చంద్రబాబు, రమేష్‌బాబు, బంగారయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు,

## అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలి

### టిడిపి అధికార ప్రతినిది వెంకటయ్య

నేరేడుచర్ల జూలై 1 ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ అమలు చేయాలని నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఇంజమూరి వెంకటయ్య సోమవారం కోరారు. ప్రభుత్వం రైతు రుణమాఫీ పట్ల స్పష్టత ఇవ్వాలని, భూమి ఉన్న ప్రతి రైతు బ్యాంకు ద్వారా అప్పు పొందారని రుణమాఫీని ప్రతి రైతుకు వర్తించేటట్లు చేయాలని, కుటుంబానికి ఒక సారికే మాఫీ చేస్తారనే నిబంధన వల్ల కొందరికి మాత్రమే లబ్ది చేకూరే అవకాశం ఉందని కుటుంబానికి ఒక్కరికి అయితే రాష్ట్ర రైతాంగంలో కేవలం 40 శాతం వరకే లబ్ది చేకూరుతుందని, నిజంగా రైతులను అప్పుల ఊబి నుండి కాపాడాలనే సదుద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నట్లయితే అప్పు ఉన్న ప్రతి రైతుకు మాఫీ వర్తించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. రుణమాఫీ విషయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవ చూపాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## అనారోగ్య బీజేపీ కార్యకర్తకు ఆర్థిక చేయూత

వలిగొండ ప్రభాతవార్త:



పట్టణానికి చెందిన బీజేపీ కార్యకర్త జోర్క వెంకటేశం ఆనారోగ్య కారణంగా కాలు తీసి వేయగా సోమవారం బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఎల్.చంద్రశేఖర్ శివాజీ యువజన సంఘం సభ్యులతో కలిసి పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్, దంతూరి సత్తయ్య, రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, దొగిపర్తి సంతోష్, దయ్యాల వెంకటేశం, మందుల నాగరాజు, బుంగమట్ల మహేష్, మైసోళ్ల మచ్చగిరి, రేగూరి అమరేందర్, రంజిత్ రెడ్డి, కీర్తి వెంకటేశం, మాటూరి శివకుమార్, బర్ల మల్లేశం, రేగు శ్రీధర్, అవనగంటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు దేవుళ్లతో సమానం

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 1 ప్రభాతవార్త



ప్రాణాలను కాపాడే వైద్యులు దేవుళ్లతో సమానమని హుజూర్‌నగర్ ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోసోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ పుష్పలత, బస్తీ దవాఖానా వైద్యులు డాక్టర్ కళ్యాణి, డాక్టర్ వాణిలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వంటి భయంకరమైన పరిస్థితుల్లో దేవుని గుడి సైతం తాళాలు వేసిన ఈ వైద్యులుదేవుళ్లుగా మారి సేవలందించారన్నారు. ఎంతటి భయంకరమైన వ్యాధులను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడే డాక్టర్లే దేవుళ్లు అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూ నిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, సూపర్‌వైజర్ పద్మ, ఆరోగ్య సిబ్బంది ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, ఎల్‌టి రమేష్, జ్యోతి, వాణి, సంతోషి, ప్రశాంతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 1 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 69వ వార్షికోత్సవంలో భాగంగా డిప్యూటి మేనేజర్ ఉద్దంసింగ్ ఆధ్వర్యంలో సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ స్కాలర్ షిప్ పొందేందుకు అవసరమైన బ్యాంకు ఖాతాలను ఉచితంగా అందజేస్తామని తెలిపారు. విద్యార్థులకు బ్యాంక్ అకౌంట్ భవిష్యత్ అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్‌బిఐ ద్వారా తక్కువ వడ్డీ రుణాలను అందజేస్తున్నట్లు తెలిపారు. బ్యాంక్ ద్వారా విద్యార్థులకు భవిష్యత్‌లో ఆర్థిక సహాయ సహకారాలతోపాటు, విద్యారుణాలు కూడా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం లతీఫ్, టీచర్లు జనార్ధన్‌రెడ్డి, జయప్రద, జానీబేగం, శైలజ, మాధవి, షబానా, రజిత, అభిలాష, బాలసాయిలక్ష్మి, కమలమ్మ, బ్యాంకు సిబ్బంది వినోద్, వి.రాము, పోలగాని వెంకటేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్‌గా ఇలియాస్‌ఖాన్

మిర్యాలగూడ, జూలై 1 ప్రభాతవార్త



మిర్యాలగూడ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్‌లీడర్‌గా 23వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ ఇలియాస్‌ఖాన్ నియమితులయ్యారు. సోమవారం స్థానికరెడ్డికాలనీలోని పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి నల్లమోతు భాస్కర్‌రావు అధ్యక్షతన జరిగిన బిఆర్ఎస్ కౌన్సిలర్లసమావేశంలో ఇలియాజ్‌ఖాన్‌ని ఘనంగా సన్మానించి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి, కౌన్సిలర్లు దేవకమ్మఅయోధ్య, సుజాత, కుర్రా చైతన్య, సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు, స్వర్ణలత, రమావత కల్కి, బిఆర్ఎస్ నాయకులు నాగార్జునచారి, తలకోల శ్రీధర్‌రెడ్డి, నందకిశోర్, శ్రీనివాస్‌రెడ్డి,షోయబ్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల నిర్వాహకుల అరెస్ట్

మిర్యాలగూడ, జూలై 1 ప్రభాతవార్త

కోడి పందాలు నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను సోమవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ పంచాయతీ పరిధిలోని దుబ్బతండా శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు దాడి చేయగా కటారి గోపికృష్ణ, మానిపాటి సుంకయ్య, ఎస్కె బడేసాహెబ్‌లు పట్టుబడినట్లు తెలిపారు. వారి వద్ద నుండి ఒక కోడిపుంజు, 4 ఫోన్లు, 4 ద్విచక్రవాహనాలు, ఒక ఆటో, రూ.2900 నగదు స్వాధీన పరుచుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు

## సోమప్ప సోమేశ్వరుడికి నాగాభరణం విరాళం

నేరేడుచర్ల జూలై 1 ప్రభాతవార్త



చారిత్రాత్మకమైన కాకతీయులు, రెడ్డి రాజులచే పూజలందుకున్న నేరేడుచర్ల మండలంలోని సోమవారం గ్రామపంచాయితీ పరిధిలో గల సోమప్ప సోమేశ్వరుని దేవా లయానికి సుమారు రూ.6 వేల విలువ గల ఇత్తడి నాగాభరణాన్ని దాతలు సోమవారం విరాళంగా అందజేశారు. పెన్‌పహాడ్ మండలం అనంతారం గ్రామానికి చెందిన భక్తులు నెలమారు శ్రీనివాసరెడ్డి, ఆయన సోదరులు నాగాభరణాన్ని సోమప్ప దేవాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ, ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లొడంగి లక్ష్మయ్య, సోములు, సైదులు, బాలామణి, వెంకట్, రాములు, భాస్కర్, చంద్రయ్య, సీతాలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించండి

గరిడేపల్లి, జూలై 1 ప్రభాతవార్త

వర్షాకాలం వచ్చినప్పటికి మండలంలో అనేక గ్రామాల్లో వాడుకునేందుకు కనీసం నీళ్లు దొరకటం లేదని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు స్వాతంత్ర్యం వచ్చి 77 ఏండ్లు అయినప్పటికి నేటికి గ్రామాల్లో సామాన్య ప్రజలు నీటికోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కనీసం వాడుకునేందుకు నీళ్లు దొరకక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకునే నాధుడే లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో నీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజల పరిస్థితికి పాలకుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ప్రతి ఏడాది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తున్న వేల కోట్ల నిధులలో సగం నిధులు ఖర్చుచేసినా నీటి కొరత ఉండేదికాదని తెలిపారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు నీటి కొరతలేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

# ధార్మిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

### పాండురంగారెడ్డి

*త్రిపురారం,1జులై,ప్రభాతవార్త:*

విశ్వమానవాళి సుఖశాంతులతో సౌభాగ్యాలతో విలసిల్లాలంటే ప్రజలు దైవ చింతనతో పాటు ధార్మిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. మండలంలోని దుగ్గేపల్లి ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల విన్నపం మేరకు 50వేల విరాళాన్ని ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గుడి, బడి ఉండాలని, గుడిలో ఆధ్యాత్మిక సనాత హిందూధర్మాలను ప్రభోదించడంతోపాటు మానవులను సన్మార్గంలో పయనించేలా ఉపదేశించడం, బడి ద్వారా సామాజిక బాధ్యతను గుర్తెరిగేలా మంచి పౌరులను సమాజానికి అందించడం జరుగుతుందని అనా ౣరు. గ్రామాభివృద్ధిలో తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ప్రతి ఒక్కరూ నైతిక విలువలతో కూడిన సామాజిక సేవలో పాల్గొనాలని కోరారు. ఆర్థిక



సమాజిక అసమానతలు లేని సమాజంకోసం అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి (సాగర్)వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్‌రెడ్డి, పాక్స్ మాజి చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గ్రామస్తులు సరోత్తంరెడ్డి, మేకల జెమిని, వెంకటయ్య, మల్లేష్, ఊట బ ాబు, రావ ఎల ం, కోట ేష్, శివానందరెడ్డి, తదితరులు ఉన్నారు.

## రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి

*గరిడేపల్లి,జూలై 1 ప్రభాతవార్త*

మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం నుంచి గరిడేపల్లికి వచ్చే రహదారి పనులను వెంటనే చేపట్టాలని మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు. అద్వాన్నంగా మారిని ఈరోడ్డును సోమవారం ఆయన పరిశీలించారు. గత ప్రభుత్వంలో అనేకసార్లు ఎమ్మెల్యే, కలెక్టర్‌కు ఇతర అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి హామి ఇచ్చారు తప్ప అమలు కాలేదని తెలిపారు. గరిడేపల్లి నుంచి అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి వెళ్లే ఈ రహదారి సుభాష్‌నగర్ మీదుగా సర్వారం, లింగగిరి ద్వారా హుజుర్‌నగర్, మఠంపల్లి మండలాలకు వెళ్లవచ్చని తెలిపారు. గతంలో ఈరహదారి ద్వారా హైదరాబాద్‌కు బస్సు రవాణా జరిగేదని, ఇప్పుడు రెండు సంవత్సరాలుగా నిలిచిపోయిందని తెలిపారు. ఈ గ్రామాల్లో ఏదైన అత్యవసర పరస్థితిలలో ఆసుపత్రిలకు వెళ్లేందుకు కారు కిరాయికి మాట్లాడుకున్నా రోడ్డు బాగలేదనే కారణంగా రావటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు బాగాలేకపోవడంతో కనీసం స్కూల్ బస్సులు కూడా విద్యార్థులకోసం రావడంలేదని వెంటనే



మంత్రి ఉత్తమ్ చొరవ తీసుకుని ఈరోడ్డుకు నిధులు మంజూరు చేసి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. దీంతో పాటు తాళ్లవాగుపై ఉన్న కల్వర్టు స్థానంలో వంతెన కూడా నిర్మించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిలకర పెంటయ్య, పెండెం సోమయ్య, దావల్జీ, గుర్రం నర్సి రెడ్డి, సంద్ర బాలయ్య, కోటయ్య, రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

# అబార్షన్, గర్భిణీ మృతి కేసుల్లో 6 నిందితుల అరెస్ట్

**-కేసులో ఉన్న వారందరిపై చర్యలు తీసుకుంటాం**

**-లింగ నిర్ధారణ చేసిన, ప్రోత్సహించిన కఠిన చర్యలు**

**-ఎస్పీ సన్ ప్రీత్ సింంగ్**

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

లింగ నిర్ధారణ, అబార్షన్, గర్భిణీ స్త్రీ మృతి కేసుకు సంబంధించి జిల్లా పోలీసు కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కేసు వివరాలు వెల్లడించారు. ఇలాంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరం అని ఎస్పీ అన్నారు. రత్నావత్ హరిసింగ్, సుహాసినిలకు ఇద్దరు ఆడ పిల్లలు సంతానము. వారసుడు మగపిల్లవాడు కావాలని ఆమెపై ఒత్తిడి చేసాడు. సుహాసిని గర్భము దరించచగా, స్కానింగ్ చేయించుకొమ్మని బలవంతముగా ఆమె భర్త హరిసింగ్, హరిసింగ్ బంధువులు కోదాడలోని డాక్టర్ గుర్వయ్య హాస్పిటల్‌కు సుమారు రెండు నెలల నుండి నాలుగు సార్లు తీసుకొని వెళ్లి స్కానింగ్ చేయించగా నాలుగవసారి సుహాసిని గర్భములో ఆడపిల్ల ఉన్నది అని చెప్పగా ఆమె భర్త సుహాసిని అబార్షన్ చేయించుకొమ్మని బలవంతం చేశారు. జూన్ 24న మృతురాలు సుహాసిని భరతన హరిసింగ్ హుజూర్ నగర్‌లోని న్యూ కమలా హాస్పిటల్‌కు తీసుకొని వెళ్లి అక్కడ ఖాసింతో సుహాసినికి అబార్షన్ చేయుటకు మాట్లాడుకొని సిస్టర్ ద్వారా టాబ్లెట్స్ పెట్టించారు. ఖాసిం జూన్ 25న ఉదయం మృతురాలిని పెద్దవీడు గ్రామానికి తీసుకొని వెళ్లి అక్కడ అతని ఇంట్లో ఉంచి మరలా అక్కడకు సిస్టర్‌ను పిలిపించి సుహాసినికి టాబ్లెట్ పెట్టించారు. మృతిరాలికి ఖాసిం, సిస్టర్ ఇచ్చిన టాబ్లెట్స్, ఇంజక్షన్స్ వలన బ్లీడింగ్ అవుచూ అబార్‌షన్ కానుందన వెంటనే ఆపరేషన్ చేయాలని ఖాసిం కారులో మృతురాలిని, ఆమె భర్త, తీసుకొని మటంపల్లిఇకి తర్వాత కోదాడకు తీసుకెళ్లి డాక్టర్ గుర్వయ్య డాక్టర్ హాస్పిటల్‌లో చేర్పించగా జూన్ 26న ఉదయం గుర్వయ్య డాక్టర్ వచ్చి సుహాసినికి స్కానింగ్ చేసి సీరియస్‌గా ఉన్నది, ఈమెను బెటర్ ట్రీట్ మెంట్ కోసం ఖమ్మం తీసుకెళ్లండి అని చెప్పగా అక్కడి నుండి సుహాసినిని ఖమ్మంలోని ప్రశాంతి హాస్పిటల్‌కు తీసుకెల్లి చేర్పించగా అక్కడ డాక్టర్ పరీక్షించి ఈమెకు సీరియస్‌గా ఉన్నది, హైదరాబాద్ తీసుకవెళ్లండి అని చెప్పగా ఆమెను ఖమ్మం నుండి హైదరాబాద్ తీసుకెవేళ్లుచూ సూర్యాపేట సమీపమునకు వచ్చేసరికి అంబులెన్స్‌లో సీరియస్‌గా ఉండగా



సూర్యాపేటలోని డాక్టర్ రామ్మూర్తి హాస్పిటల్‌కు తీసుకొని వెళ్లగా డాక్టర్ పరీక్షించి సుహాసిని అప్పటికే చనిపోయిందని చెప్పగా శవాన్ని ఎంజీ నగర్ తండాకు తీసుకొని వెళ్లారు. చివ్వేంల పీఎస్ నందు పీఎన్‌డీటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి పరిశోధన చేసి సోమవారం నేరస్తులు అయిన మృతురాలి భర్త రత్నావత్ హరి సింగ్, షేక్ ఖాసిం, దేవరకొండ రాణి, రణపంగు గోపి, షేక్ సైదులు, అమరగాని నవీన్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్పీ తెలిపారు. మిగిలిన నేరుస్తులు పరారీలో ఉన్నారు. కేసు విచారణ చేసి అందరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని ఎస్పి తెలిపారు. నేరస్తులు అందరికీ, 8 నెలల గర్భవతి అయిన మృతురాలికి గర్భ స్రావం చేస్తే ఆమె ప్రాణానికి హాని అని తెలిసి కూడా గర్భంలో ఉన్న ఆడపిల్లను చంపాలని మృతురాలికి గర్భ స్రావం చేశారన్నారు. ఈ కేసులో డీఎస్పీ రవి ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ రెడ్డి, ఎస్ఐ వెంకట్ రెడ్డి, ఎస్ఐ రత్నం, ఏఎస్ఐ వెంకన్నను అభినందించారు.




## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

*నూతనకల్,1జులై,ప్రభాతవార్త:*



జాతీయ వైద్యుల దినోత్సవాన్ని సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిణి కీసర అశ్రితరెడ్డిని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ తారమ్మ ,మాణిక్యవ , పుష్ప, పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

*నూతనకల్,1జులై,ప్రభాతవార్త:*

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిణి కీసర అశ్రితరెడ్డిని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ తారమ్మ, మాణి క్యమ్మ, చిన్ని, వెంక ాట్‌రెడ్డి, సునీ త, జగన్నాథ్‌రెడ్డి, జ్యోతి, రజిని, నాగమణి, పుష్ప, పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్ ఎన్నిక పట్ల హర్షం

*గరిడేపల్లి,జూలై 1 ప్రభాతవార్త*

ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి నూతన చైర్మన్‌గా కుంభం శ్రీని వాసరెడ్డి ఏకగ్రీవంగా ఎన్ని కకా వటం పట్ల గరిడేపల్లి మండలం రాం ఏనిగూడెం సహకార సంఘం చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. నూతన చైర్మన్ శ్రీనివాసరెడ్డికి సోమవారం ఆయన పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతు డిసిసిబి చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సహకార సంఘాలు బలోపేతం కానున్నాయని తెలిపారు. రైతుల కష్టాలు తెలిసిన శ్రీనివాసరెడ్డి చైర్మన్ కావటంతో సంఘాల ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. జిల్లాలోని బలహీనంగా సంఘాలను బలోపేతం చేసేందుకు ఆయన కృషి చేయాలని కోరారు. రైతులకు అందించే ధీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సంఘాల బలోపేతం కావటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## కీతవారిగూడెంలో ఘనంగా గంగమ్మ జాతర

*గరిడేపల్లి, జూలై 1 ప్రభాతవార్త*

గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెంలో గంగమ్మ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు. రెండు రోజులుగా నిర్వహిస్తున్న గంగమ్మ తల్లి జాతర సోమవారంతో ముగిసింది. జాతర సందర్భంగా గంగమ్మ ఆలయంలో యాదవల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈపండుగ సందర్భంగా మొదటిరోజు మహిళలచే గంపలెత్తే కార్యక్రమం నిర్వహించగా రెండవరోజు వేకువఝామునుంచే సుప్రభాత సేవ, శ్రీసూక్త విధానంగా పంచామృత అభిషేకం, అర్చన, విశేష పుష్పాలంకరణ, నీరాజనం, మంత్రపుష్పం అనంతరం యాదవుల సారగొల్ల బోనం చెల్లింపులు చేశారు. అమ్మవారికి యాదవ మహిళలతో పాటు గ్రామంలోని మహిళలందరు బోనాలు తీసుకొచ్చి నైవేద్యం సమర్పించారు. ఆలయ అర్చకులు రాయప్రోలు భద్రయ్యశర్మ, శ్రీరామయ్య శర్మలు పూజా కార్యక్రమాలు నిర్వహించగా దేవాలయ కమిటి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుబంధుపై రైతుల అభిప్రాయ సేకరణ సర్వసభ్య సమావేశం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురానున్న రైతు భరోసా పథకం అమలుపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణ నేపథ్యంలో ఆత్మకూరు మండల ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వరనయంలో నిర్వహించిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న రైతులు ప్రధానంగా పది ఎకరాల భూమి ఉన్న వారికి, సాగుకు ముందే పెట్టుబడి సాయం అందించాలని, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, పిల్లల ఉన్నత చదువుల గురించి బ్యాంక్ లోన్ తీసుకోవడానికి ఐటి దాఖలు చేసిన రైతులను, వ్యవసాయ యంత్రాలను(ట్రాక్టర్లు, వరి కోత మిషన్లు మొదలగు) కొనుగోలు చేసిన రైతులకు ఐటి రిటర్న్స్ నిబంధనలు సడలించి ప్రతి రైతుకు, అలాగే ప్రతి కౌలు రైతుకు రైతు భరోసా ఇవ్వాలని పలువురు రైతులు విభిన్న అభిప్రాయాలు తెలపడం జరిగిందని, వాటి అన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని జిల్లా సహకారం అధికారిని పి.నాగమణి




తెలిపారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, జెడ్పీటీసీ నరేందర్ గుప్తా, వైస్ చైర్మన్ జహంగీర్, మండల ఇంచార్జి ఏఓ సుజాత, డైరెక్టర్లు, రైతులు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య వర్ధంతి గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి

భువనగిరి ప్రభాతవార్త:
జూలై 14న దొడ్డి కొమురయ్య వర్ధంతి గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. సోమవారం భువనగిరిలో గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం సమావేశం దయ్యాల నర్సింహ్మా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ నుండి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో గ్రామ గ్రామాన ర్యాలీలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేస్తున్న క్రమంలో దొడ్డి కొమురయ్య ప్రస్తుత జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడివెండి గ్రామంలో జానకమ్మ దొరసాని గూండాలు జరిపిన దాడిలో అమరుడైనారని తెలిపారు. గొర్రెల కాపరి కుటుంబంలో జన్మించి దేశానికే గర్వకారణంగా ఆదర్శంగా నిలిచిన వారి చరిత్రను యువతకు వివరించాలని కోరారు. దొరల గుండాలు జరిపిన కాల్పుల్లో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 1946లో మరణించినప్పటి నుండి గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఘనంగా



నిర్వహించడం జరుగుతుంది. కావున ప్రతి గ్రామంలో ఈనెల జూలై 4న గురువారం దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బుగ్గ చంద్రమౌళి, మద్దెపురం బాలనర్సయ్య, కల్లూరి నగేష్, జిల్లా సహాయ కార్యదర్శులు కొండె శ్రీశైలం, ఎల్లంల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:
భువనగిరి జిల్లా కేంద్రంలో ఈనెల 14, 15 తేదీలలో ఎస్ఎఫ్ఐ విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు సోమవారం శిక్షన తరగతుల కరపత్రాలను నిర్వహిస్తున్నట్లు సోమవారం శిక్షణ తరగతుల కరపత్రాలను జిల్లా కేంద్రంలోని చైతన్య జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు మాట్లాడుతూ.. భారత విద్యార్థి ఫెడరేషన్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు అధ్యయన పోరాట నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యంతో అందరికీ సమాన విద్య ఉపాధి దక్కాలని ఎస్ఎఫ్ఐ ఉద్యమిస్తుందని, విద్యార్థి నాయకులను చైతన్యం చేసేందుకు ఎస్ఎఫ్ఐ విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా



ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు జగన్ నాయక్, నాయకులు విష్ణు అభిషేక్, తరుణ్, ప్రణయ్, అనూష, ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపూర్ పాల సంఘం చైర్మన్‌గా నాగాయపల్లి నర్సయ్య ఎన్నిక

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం ఇబ్రహీంపురం గ్రామ పాల సంఘం చైర్మన్‌గా నాగాయపల్లి నర్సయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డైరెక్టర్లు, పాల ఉత్పత్తిదారుల సహకారంతో పాలసంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మెండు నర్సిరెడ్డి, గుజ్జుక కొమురయ్య, బొడ్డేలి ఆంజనేయులు, నాగారం కిష్టయ్య, బొడ్డేలి కనకయ్య, ఎర్ర రాజు, నాగరం నర్సింహులు, నర్సిరెడ్డి, బొడ్డేలి అంజయ్య, నాగాయపల్లి శివరాములు, జంగ సోమిరెడ్డి, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో వసతి గృహం ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి

వలిగొండ ప్రభాతవార్త:
వలిగొండలో సంక్షేమ వసతి గృహం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ హనుమంత్ కే జెండగేకు సోమవారం వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ మాట్లాడుతూ.. మండల కేంద్రానికి గతంలో ఎస్సీ, బీసీ హాస్టల్ ఉండి ప్రస్తుతం ఎత్తివేయడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, విద్యార్థులు ఉండడానికి హాస్టల్ లేక కిరాయి ఇండ్లలో ఉండి చదువుకోవాలిసి వస్తుందని, ప్రభుత్వం వెంటనే మండల కేంద్రంలో జనరల్ సంక్షేమ హాస్టల్ మంజూరు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. నాగరాజు, రాహుల్, వంశీ, వినయ్, ధనరాజ్‌పాల్గొన్నారు.



# యాద్రాద్రి భువనగిరి వార్త

# వైద్య వృత్తి పవిత్రం


ఆలేరు ప్రభాతవార్త:



అని వృత్తుల కల్లా వైద్య వృత్తి పవిత్రమైనది కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేష్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని సోమవారం స్థానిక పట్టణ కేంద్రంలో అర్పిత నర్సింగ్ హోమ్‌లో వైద్యులు ఎంబిబిఎస్ డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ సౌజన్యను కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాణాలు నిలబెట్టేవారు వైద్యులు, వైద్యులను దేవునితో సమానమని, జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సోమవారం ఆలేరు పట్టణంలో కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు మూడవ అశోక్ నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి మొరిగాడి సిద్దులు, పట్టణ అధ్యక్షులు మొరిగాడి ఉపేందర్, సుధాగాని విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మాసాన్ పల్లి పాల సంఘం చైర్మన్‌గా ముత్తమ్మ

గుండాల ప్రభాతవార్త:
మండలంలోని మాసాన్ పల్లి పాల సంఘం చైర్మన్‌గా గోపాల్ దాస్ ముత్తమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా సింగారం శోభా, యెలిపెద్ది రామ, లగ్గాని రంగమ్మ, యేలిపెద్ది లక్ష్మి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ ముత్తమ్మ మాట్లాడుతూ.. పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



## పీఎసిఎస్ ఆధ్వర్యంలో రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, భువనగిరి పిఎసిఎస్ సంఘం అధ్యక్షులు నోముల పరమేశ్వర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం ప్రత్యేక సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా(రైతు బందు) పథకంపై రైతుల సలహాలు, సూచనలు, అభిప్రాయాలు సేకరించినైనది. ఆ జడ్పీ చైర్ పర్సన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. జిల్లాలోని రైతాంగం ఇప్పటికే నార్లు వేసుకున్నారని, ఇప్పటికైనా సభలు, సమావేశాలతో కాలయాపన చేయకుండా త్వరగా రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని తెలియజేశారు. రైతులు మాట్లాడుతూ.. సాగు చేసే రైతులకు మాత్రమే రైతుబంధు ఇవ్వాలని అన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ రూ.100 ఇవ్వాలని, సబ్సిడీపై రైతులకు కావలసిన ఎరువులు అందించాలని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, అసిస్టెంట్ రిజిస్టర్ ఈశ్వరయ్య, దేవి సింగ్ ఏడిఏ, పావని ఎంఏఓ, పిఎసిఎస్ మహేందర్ నాయక్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## వాసవి, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో డాక్టర్స్ ఛార్టెడ్ అకౌంటెంట్ దినోత్సవం

నేరేడుచర్ల జూలై 1 ప్రభాతవార్త

నేరేడుచర్లలో వాసవి, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్‌డే ఛార్టెడ్ అకౌంటెంట్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి పున్న నాగిని, స్థానిక ప్రముఖ వైద్యులు స్వప్న, ఛార్టెడ్ అకౌంటెంట్ సాయి వినీతలను శాలువా, పూలమాలలతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి తాళ్లూరు శ్రీనివాస్, కోశాధికారి జులూరు అశోక్, వనితా క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, సోమప్ప ఆలయ కమిటి చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ,మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్షురాలు కందిబండ వాసంతి, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు గోళ్ల సుధాకర్, కందిబండ శ్రీనివాసరావు, ఊట్కూరు నటరాజు తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## వైభవంగా ఏకాదశి వ్రతములు అభిషేకములు

మేళ్లచెరువు జూలై 1 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఏకాదశి సందర్భంగా వ్రతములు, అభిషేకములు, సహస్ర నామ అర్చనలు, పారాయణములు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పది ఎకరాల సాగు భూమికే రైతు భరోసా

**- రైతుల అభిప్రాయం**
**- నేరేడుచర్ల, పెంచికల్‌దిన్న, చిల్లేపల్లి సహకార సంఘాల సభ్యుల అభిప్రాయ సేకరణ**
**- ఏడిఏ సంధ్యారాణి**

నేరేడుచర్ల జూలై 1 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా 10 ఎకరాల సాగుభూమి కలిగిన రైతులకు మాత్రమే ఇవ్వాలని అత్యదిక రైతులు తమఅభిప్రాయాలను వెల్లడించినట్లు ఏడిఏ సంధ్యారాణి తెలిపారు. సోమవారం నేరేడుచర్ల, పెంచికల్‌దిన్న, చిల్లేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వం రైతుబంధు పథకం అమలుపై సంఘాల సభ్యుల అభిప్రాయ సేకరణ కోసం నిర్వహించిన ప్రత్యేక మహాజన సభ సమావేశంలో మాట్లాడుతూ గతప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు పథకంపై రాష్ట్ర ప్రభుత్వానికి అనేక ఫిర్యాదులు అందగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసాపై రైతులు సహకార సంఘం సభ్యుల నుండి విధి విధానాలపై అభిప్రాయం సేకరించేందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక మహజన అభిప్రాయ సేకరణ సభ సమావేశాలు ఏర్పాటు చేసిందని ఏడిఏ సంద్యారాణి వెల్లడించారు. వీటిలో భాగంగా నేరేడుచర్ల, పెంచికల్‌దిన్న, చిల్లేపల్లి సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి హాజరైన పలువురు



రైతుల నుండి అభిప్రాయాలు సేకరించగా 10 ఎకరాల సాగుభూమి కలిగిన రైతులకు మాత్రమే రైతు భరోసా పథకం అమలు చేయాలని అత్యధిక మంది రైతులు వెల్లడించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో చెట్లు, పుట్టలు, రోడ్లు, గుట్టలకు, పెద్ద పెద్ద భూస్వాములకు రైతుబంధు డబ్బులు ఇచ్చారని ప్రతి రైతు కుటుంబానికి 10 ఎకరాల వరకు రైతుబంధు పథకం అమలు చేయాలని రైతులు సూచించినట్లు తెలిపారని ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పెంచికల్‌దిన్న, చిల్లేపల్లి సహకార సంఘాల చైర్మన్లు శాఖమూరి శ్రీకాంత్, మల్లిరెడ్డి రమణారెడ్డి, వైస్ చైర్మన్లు కొప్పులరామిరెడ్డి, గంగ రంగారెడ్డి, డైరెక్టర్లు నూకల వెంకటరెడ్డి, కట్టా సత్యనారాయణరెడ్డి, దేవులపల్లి శంకరాచారి, చందమల్ల వెంకన్న, రామినేని హరీష్, కట్ట సుదాకర్,వల్లంబచెట్ల భుజంగరావు, మలిగిరెడ్డి హేమలతారెడ్డి, మాలోత్ గోవిందు, చింతకుంట్ల వీరారెడ్డి, బొజ్జ సైదమ్మ, మండల వ్యవసాయాధికారి జావేద్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ చంద్రకళ, సహకార సంఘం జూనియర్ ఇన్‌స్పెక్టర్ సంధ్యారాణి, ఏఈవో నాగరాజు, సీఈవోలు శ్రీనివాస్, నాగరాజు, వెంకన్న, సిబ్బంది తాటికొండ రామచంద్రారెడ్డి, సంకలమద్ది వెంకటరెడ్డి, రైతులు వేముల ఫ్రాన్సిస్, పోరెడ్డి బుచ్చిరెడ్డి, పోరెడ్డి బాల్‌రెడ్డి, పోరెడ్డి అమృతారెడ్డి, రావిరాల శ్రీను, సిరికొండ సత్యనారాయణ, సిరికొండ బుచ్చయ్య, నాగేశ్వరరావు, ఎడవెల్లి నర్సిరెడ్డి, నందమూరి బాబూరావు, కర్నాటి మురళి, సోమగాని ప్రసాద్, వెంకటేశ్వరరావు, వల్లపురెడ్డి కాశయ్య, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

మేళ్లచెరువు జూలై 1 ప్రభాతవార్త

స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఫరీద్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డెంగీ, మలేరియా, వివిధ రకాల జ్వరాలు, వ్యాధులు సోకకుండా ఉండటం కోసం దోమలను నివారించాలని అన్నారు. పూర్తి స్థాయిలో దోమలను నివారించేందుకు పురవీధుల్లో, మురికి కాలువల్లో, ఇండ్లల్లో, పశువుల కొష్టాల్లో, పరిసరాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని కోరారు. దోమలను నివారించేందుకు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో గ్రామ ప్రజలందరు సహకరించాలన్నారు. గ్రామ పరిశుభ్రత పట్ల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామపంచాయితీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్లచెరువు జూలై 1 ప్రభాతవార్త

స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, బిల్వ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వాహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### ఎస్ఐ రవీందర్‌నాయక్

నేరేడుచర్ల జూలై 1 ప్రభాతవార్త



బ్రిటిష్ పాలన నుండి కొనసాగుతున్న భారత శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి, భారత సాక్ష్యాదార చట్టాల స్థానంలో నూతనంగా నేటి నుండి అమలవుతున్న భారతీయన్యాయ సంహిత భారతీయ నాగరికత సురక్ష సంహిత భారతీయ సాక్ష్య అధినయం మూడు చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నేరేడుచర్ల ఎస్ఐరవీందర్ నాయక్ అన్నారు. సోమవారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో సిబ్బందికి నూతన చట్టాలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో అవగాహన కల్పించారు. ఈ చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ కొన్ని మార్పులు, చేర్పులతో నూతన పేర్లతో మూడు చట్టాలు అమల్లోకి వచ్చాయన్నారు. భారతీయ న్యాయ సంహిత 2023 చట్టంలో చైన్ స్నాచింగ్ సెక్షన్, ఆర్గనైజ్ క్రైమ్, పెట్టి ఆర్గనైజ్డ్ క్రైమ్, టెర్రరిస్ట్ యాక్ట్ ఈ చట్టపరిదిలోకి వచ్చాయన్నారు. భారతీయ నాగరికత సురక్ష సంహిత చట్టం 2023లో 60 సంవత్సరాలు దాటిన మహిళ లేదా పురుషులను నేరారోపణపై అరెస్ట్ చేయాల్సిన పరిస్థితి వస్తే డిఎస్పీ అనుమతితో అరెస్ట్ చేయాలన్నారు. నేరంజరిగిన వెంటనే నేరస్తుల పరిశీలన, స్వాదీనపరుచుట, పంచనామా, ఫిర్యాదుదారుని వాంగ్మూలం దర్యాప్తు చేయాలని, 7 సంవత్సరాలకు పైబడి శిక్ష పడే కేసుల్లోఖచ్చితంగా ఆడియో, వీడియో రికార్డులు నమోదు చేయాలన్నారు. భారతీయ సాక్ష్య అదినియం 2023లో ఎలక్ట్రానిక్ పరికరాల సాక్ష్యం ప్రాథమిక సాక్ష్యంగా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. నూతన చట్టాలపై పోలీస్ సిబ్బంది సమగ్ర అవగాహన పొంది ఉండాలని అలాగే ప్రజా వేదికల ద్వారా ప్రజలందరికీ అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మురళి చారి, లచ్చయ్య, శ్రీలత, విష్ణు, నాగరాజు, పాషా, సురేష్, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం

నేరేడుచర్ల జూలై 1 ప్రభాతవార్త

నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు పున్న నాగిని, సౌమ్యశ్రీ, సీతామహాలక్ష్మి, శృతి, దర్మతేజ, సాయిలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షుడు జిలకర రామస్వామి, ప్రదాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారిషేక్ యూసుఫ్, ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ, కర్రి వెంకట సూర్యనారాయణరెడ్డి, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, చిత్రం విశ్వనాథ్, సిహెచ్‌వో శ్రీనివాస్, సిబ్బంది హరిసాగర్, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సారెస్పీ బాధిత రైతులకు అందని సాయం

నాగారం 01 ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట శివారులో ఎస్సారెస్పీ కాలువ కింద భూములు కోల్పోయిన రైతులకు ఆర్థికసాయం అందించాలని సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డేలో జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ 2010లో ప్రభుత్వం ఎస్సారెస్పీ కాలువ నిర్మాణంకు మా వద్ద నుండి భూ సేకరణ చేశారని వారు ఆరోపించారు. అప్పట్లో భూమి కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చిన ఇప్పటి వరకు మాకు నష్టపరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి నష్టపరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు యారాల రాంరెడ్డి, ఆకుల వెంకటయ్య, పూలమ్మ, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్





తిరుమలగిరి సాగర్, జూలై 01, ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. సోమవారం తిరుమలగిరి (సాగర్) మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీవో జి. శ్రీనివాస్‌తో కలిసి వారు మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన మొత్తం 90 అర్జీలను వారు స్వీకరించారు. వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను వారు ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బి. సురేష్, డిప్యూటీ తహసీల్దార్ బి. నాగమణి, ఎంపీడీవో అంగోతు భగవాన్‌నాయక్, వ్యవసాయ అధికారి జానకిరాములు, అర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రదీప్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ సైదులు, మండల పశువైద్యాధికారి డాక్టర్ అజ్మీర్‌కేశవ్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగమణి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మండల గిర్దావర్ లక్ష్మీకాంత్ తదితరులు ఉన్నారు.

### - వీధిలైట్లు వేయాలని వినతి

తిరుమలగిరి మండల కేంద్రంలో ఉన్నటువంటి వీధుల్లో లైట్లు లేక చీకట్లో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు సోమవారం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా రోడ్ల మీదికి కంపచెట్లు వచ్చి నడవడానికి ఇబ్బందికరంగా ఉందని చెప్పినా గ్రామ పంచాయతీకి నిధులు లేవని అధికారులు తప్పించుకుంటూ తిరుగుతున్నారన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో నల్లబెల్లి జగదీష్, గౌతమ్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, పసుపులేటి నితిన్, నారాయణరెడ్డి వరప్రసాద్ తదితరులు ఉన్నారు.

# సామాజిక సేవా కార్యక్రమాలతోనే లయన్స్ క్లబ్‌లకు గుర్తింపు

## -వైస్ గవర్నర్ కేవీ ప్రసాద్

శాలిగౌరారం ప్రభాతవార్త:

సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృత స్థాయిలో చేసినపుడే లయన్స్ క్లబ్‌లకు గుర్తింపు ఉంటుందని నల్గొండ, ఖమ్మం జిల్లాల రెండవ వైస్ గవర్నర్ కేవీ ప్రసాద్ అన్నారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమం సీఎంఆర్ ఫంక్షన్ హాల్లో కన్నులు పండుగగా జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేవీ ప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు చేపేట్టడంలో శాలిగౌరారం క్లబ్ ముందంజలో ఉందన్నారు. అతి కాలంలోనే రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఈ క్లబ్ ఎంతో గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. క్లబ్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైనా డెంకల సత్యనారాయణతో పాటు కార్యవర్గాన్ని కేవీ ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సంవత్సరం కూడా క్లబ్ మండలంలో దాతల సహకారంతో మరింతగా సేవా కార్యక్రమాలు చేసి గుర్తింపు పొందాలన్నారు. ఫాస్ట్ గవర్నర్ గ్యాట్ అంబాసిడర్ లయన్ అమృతపెల్లి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. తన హయాంలో ఏర్పడిన ఈ క్లబ్ ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. బాడీ ఫ్రీజర్, మహిళలకు కుట్టు శిక్షణ ఏర్పాటు చేసి క్లబ్ ప్రజలకు మరింత దగ్గరయిందన్నారు. నూతన పాలక వర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా చార్టర్ మెంబర్లను, హాజరైన ప్రముఖులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా కార్యదర్శి సింహాద్రి శివశంకర్ రావు, కోశాధికారి తమ్ములూరి మురళీధర్ రెడ్డి, జీఎస్‌టీ కోర్డినేటర్ కోడె సతీష్ కుమార్, జిల్లా దశరధ, రీజన్ చైర్ పర్సన్ బాచుపల్లి రవీందర్ రావు, గుడిపూరి వెంకటేశ్వర రావు, కట్టా అనంతరెడ్డి, నల్లమల ప్రసాద్, జోన్ చైర్ పర్సన్ రావిరాల అశోక్, ఉప్పల వెంకటరమణ, కంటి డాక్టర్ ఏసీహెచ్ పుల్లారావు, డీసీ మెంబర్లు దేవరశెట్టి శ్రీనివాస్, ఎర్ర శంబులింగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శాలిగౌరారంలో ఘనంగా డాక్టర్స్ డే

శాలిగౌరారం ప్రభాతవార్త:

వైద్యులు దేవుళ్ళతో సమానమని శాలిగౌరారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా శాలిగౌరారంలోని పీహెచ్‌సీ డాక్టర్లు సూర్య శిల్ప, ఆయుర్వేదిక్ డాక్టర్ వాసంతి, వెటర్నరీ డాక్టర్ శరణ్యలను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ కోశాధికారి వడ్లకొండ బిక్షం, సభ్యులు గుండ్ల రామ్మూర్తి, జోగు శ్రీనివాసులు, బల్లెం ప్రణయ్ తరంగ్, గందూరి విజయ, హెల్త్ సిబ్బంది యాదగిరి, మొల్గురి భాస్కర్, మారియా తదితరులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## పాల సంఘం చైర్మెన్‌గా బిక్కి శ్రీను

నాగారం 01 ప్రభాతవార్త



మదర్ డెయిరీ పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మెన్‌గా మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన బిక్కి శ్రీను అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. ఆదివారం సాయంత్రం నిర్వహించిన ఎన్నికల్లో ప్రత్యర్థి అభ్యర్థికి ఒక ఓటు దక్కకపోవడం గమనార్హం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాలుగవసారి చైర్మెన్‌గా ఎన్నుకున్న సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్ సహకారంతో పాల సంఘం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. సంఘం డైరెక్టర్లుగా సోమిరెడ్డి, సోమయ్య, సభ్యులుగా ఉట్కూరు గోపి, నరాల అశోక్, మల్లెపాక వెంకటమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంపెల్లి శ్రీను, సోమయ్య, ఉపేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి ఎమ్మెల్యే ఆర్థికసాయం

నాగారం 01 ప్రభాతవార్త




మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన మల్లెపాక శ్రీను కుమార్తె మల్లెపాక సాయి శ్రీజ పై చదువుల నిమిత్తం సోమవారం స్థానిక శాసన సభ్యులు మందుల సామెల్ రూ.25000 ఆర్థికసాయాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య, నాయకులు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాకు తగిలి గొర్రె మృతి

అడ్డగూడూరు ప్రభాతవార్త:

అడ్డగూడూరు మండలం చౌల్లరామారంలో సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ గురై ఓ గొర్రె మృతి చెందింది. శీల యాదయ్య అనే రైతుకు రెండు గొర్రెల పాకలు ఉండగా సోమవారం ఉదయం గొర్రెలను మరో పాకలోకి తోలుతుండగా ఒక గొర్రె పరిగెత్తుకుంటూ ట్రాన్సారం వద్దకు వెళ్లగా ప్రమాదవశాత్తు ట్రాన్సారం ఎర్త్ వైరు తగిలి మృతి చెందింది. మృతి చెందిన గొర్రె విలువ రూ.15వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ వలయం లేకపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఆ ప్రాంతంలో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# పనులు పారదర్శకంగా చేపట్టాలి

-అభివృద్ధి పనులపై సమీక్ష

-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**ప్రభాతవార్త, సూర్యాపేట:** కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలలోని మున్సిపల్ పరిధిలో చేపట్టే పనులలో ఎక్కడ కూడా రాజీ పడకుండా నాణ్యతా పరంగా పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీర్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వచ్చే 3న రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి త్వరలో శంకుస్థాపనలు, చేపట్టనునందున అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో కోదాడ, హుజూర్ నగర్, నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్లు రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఈఈజికెవి ప్రసాద్, ఈఈ పబ్లిక్ హెల్త్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, గంజాయి సేవిస్తే కఠిన చర్యలు

- సిఐ చరమందరాజు

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 1 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలో గంజాయి, డ్రగ్స్ ఇతర మాదక ద్రవ్యాలు సేవించే వారి, అమ్మేవారిపై చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని సిఐ జి.చరమందరాజు అన్నారు. హుజూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో వివిధ స్టేషన్ల పరిధిలో గతంలో మాదక ద్రవ్యాల కేసులో ఉన్న నేరస్తులకు, గంజాయి సేవించే యువకుల కు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఉన్న 5 పోలీస్‌స్టేషన్లలో మాదక ద్రవ్యాల అమ్మకాలు, వినియోగంపై ప్రత్యేక నిఘా ఉంటుందని డ్రగ్ స్ అలవాటు ఉన్న వారు మానుకోవాలని, అలాగే గంజాయి వంటి మాదక ద్రవ్యాలను సరఫరా చేసే వ్యక్తులు వాటి జోలికి వెళితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడమే కాకుండా రౌడీషీట్ ఓపెన్ చేస్తామని ఈ సందర్భంగా వారిని హెచ్చరించారు. అలాగే నియోజకవర్గంలో ఎవరైనా మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు గానీ, సరఫరా చేస్తున్నట్లు గానీ తెలిస్తే సమాచారం అందించాలని కోరారు. ఈ కౌన్సిలింగ్ కార్య క్రమంలో ఎస్ఐ ముత్తయ్య, ఇతర సిబ్బంది ఉన్నారు.

## నేరేడుచర్లలో దొంగ అరెస్ట్

- 2 మోటార్ సైకిళ్లు, రూ.25 వేల పాత ఇనుప సామాను స్వాధీనం

నేరేడుచర్ల జూలై 1 ప్రభాతవార్త





నేరేడుచర్లలోని హుజూర్‌నగర్ రోడ్డులో పాత ఇనుము దుకాణంలో దొంగతనానికి పాల్పడిన తాళ్లూరి కనకాచారి (34) అరెస్ట్ చేసి రెండు మోటార్ సైకిళ్లు, రూ.25 వేల పాత ఇనుప సామాను స్వాధీనం చేసుకున్నట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్ సోమవారం తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం జూన్ 29న రాత్రి 2.30గం.ల సమయంలో స్థానిక హుజూర్‌నగర్ రోడ్డులో పాత ఇనుము షాపునందు రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌కు చెందిన తాళ్లూరి కనకాచారి దొంగతనానికి పాల్పడగా నూపేడు అరెస్ట్ చేసి 2 మోటార్ సైకిళ్లు, రూ.25 వేల విలువ గల పాత ఇనుప సామానులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి హుజూర్‌నగర్ కోర్టులో హాజరుపరిచి రిమాండ్ చేసినట్లు, అతనిపై గతంలో సరూర్‌నగర్, మిర్యాలగూడ 1 టౌన్ పోలీస్‌స్టేషన్ నందు కేసులు నమోదైనట్లు తెలిపారు.

# ప్రజావాణిలో 107 దరఖాస్తులు

-ప్రజా అర్జీలపై సత్వరమే స్పందించాలి

-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, సూర్యాపేట:

ప్రజావాణిలో ప్రజలు అందజేసిన అర్జీలపై తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లతతో పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో డివిజన్, మండల స్థాయిలో ప్రజలు వివిధ సమస్యలపై చేసుకున్న దరఖాస్తులలో పరిష్కారం కానీ దరఖాస్తు దారునికి ఎందుకు చేయలేకపోయామో వివరాలు తెలపాలని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయ సీజన్ మొదలైనందున రైతులకు వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు నిరంతరం రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 67 దరఖాస్తులు, డిపిఒ 6, ఇరిగేషన్ 5, డిఆర్డిఒ 4, మెడికల్ 4 అలాగే ఇతర శాఖల దరఖాస్తులు 21 మొత్తం 107 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు.



ప్రజావాణి కార్యక్రమం చాలా ముఖ్యమైనదని అధికారులు అశ్రద్ధ వహించకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఒ సతీష్ కుమార్, జెడ్పి సీఈఓ అప్పారావు, డిఆర్డిఒ మధుసూదన్ రాజు, డిపిఒ సురేష్ కుమార్, సీపీఓ కిషన్, డీఎంహెచ్ఓ డాక్టర్ కోటా చలం, డీటీడీఓ శంకర్, డీఈఓ అశోక్, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య వృత్తి పవిత్రమైనది

-సూర్యాపేటలో ఘనంగా డాక్టర్స్ డే



**ప్రభాతవార్త, సూర్యాపేట:** తల్లి జన్మనిస్తే డాక్టర్ పునర్జన్మనిస్తాడని వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్ వాసవి ఎన్నారై క్లబ్ అధ్యక్షులు తల్లాడ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం డాక్టర్స్ డే పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో పలువురు డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్ల సేవలను కొనియాడారు. ఎంతో మహోన్నతమైన వృత్తి చేపట్ట రాత్రింబవలు ప్రజలకు సేవ చేసే డాక్టర్ల వృత్తి ఎంతో పవిత్రమైనదని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణములో అద్భుతమైన సేవలు అందిస్తున్న కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రేమ్ కుమార్ సతీమణి డాక్టర్ బెల్లంకొండ ప్రియాంక ఆర్వీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఆర్థోపెడిక్ విభాగములో అనితర సాధ్యమైన సేవలు అందిస్తున్న డాక్టర్ మీలా సందీప్, అదే విధంగా గత అనేక సంవత్సరాల నుండి సూర్యాపేట ప్రజలకు సేవలు అందిస్తూ అందరికీ సుపరిచితులైన డాక్టర్ రామచంద్రనాయక్, ఆర్వీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో 24 గంటలు సేవలు అందిస్తున్న జనరల్ ఫిజీషియన్ డాక్టర్ క్రాంతి, డాక్టర్ రమేష్, ఫిజియోథెరపీలో సేవలు అందిస్తున్న డాక్టర్ సతీష్, డాక్టర్ సరితలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్‌సి మిరియాల వెంకటేశ్వర్లు, కలకోట లక్ష్మయ్య, వేణుమాధవ్, బిక్కుమల్ల కృష్ణ, విద్యాసాగర్, బ్రహ్మయ్య, సూరయ్య, వెంకన్న, విద్యాసాగర్, సోమయ్య, బెల్లంకొండ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు ప్రత్యేక చొరవతోనే ప్రమోషన్లు బదిలీలు

-త్వరలోనే ఎంఈఓ, జెల్, డైట్ లెక్చరర్ల పోస్టుల భర్తీ

-ఆ త్రిమూర్తులు క్రమశిక్షణ గల ఉపాధ్యాయులు, నాయకులు

-మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్

రాజాపేట ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల ప్రక్రియను నిర్వహించిన ఘనత కేవలం పిఆర్‌టియుకే దక్కిందని, త్వరలోనే ఎంఈఓ, జేఎల్, డైట్ లెక్చరర్ల పోస్టుల భర్తీ ప్రక్రియ జరగనుందని, మరో ఆరు నెలల్లో పదోన్నతుల ప్రక్రియ జరగనుందని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. రాజాపేట మండల కేంద్రంలో మీనాక్షి ఫంక్షన్ హాల్‌లో రాజాపేట ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి ఉద్యోగ విరమణ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పిఆర్‌టియు అనే సంఘం అధికార పార్టీతో కలిసి ఉండి ఉపాధ్యాయుల, పాఠశాలల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. జీవోలను వెతికి మొత్తం ముందు నుంచి ఉపాధ్యాయులకు సేవలు చేయనుందన్నారు. రాజాపేట మండలం పిఆర్టియు టీచర్లకు వర్క్ షాప్ అని, త్రిమూర్తులుగా పిలవబడే మూల స్తంభాలు అయిన బల దామోదర్, వంచ ఉపేందర్ రెడ్డి, బూరుగు మహేందర్ రెడ్డిలు అటు ఉపాధ్యాయుల లోకానికి, ఇటు పిఆర్‌టియు సంఘానికి ఎంతో సేవ చేశారని, క్రమశిక్షణ గల నాయకులని కితాబిచ్చారు. త్రిమూర్తులకు ముందు త్రిమూర్తులకు తర్వాత అన్నట్లుగా రాజాపేట మండల పరిస్థితి ఉందని, ఆ ముగ్గురి స్థానాలను భర్తీ చేసే ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందని, వారి ఉద్యోగ వవిరమణ తర్వాత కొత్త ఉపాధ్యాయులు ఆ ముగ్గురి మాదిరిగా



సంఘ బాధ్యతలు చేపట్టాలని కోరారు. సంఘం నాది అన్నట్లుగా ఆ ముగ్గురు పనిచేశారని బల్ల దామోదర్, వంచ ఉపేందర్ రెడ్డి, బొర్దు మహేందర్ రెడ్డిలను ఉద్దేశించి ప్రశంసించారు. పిఆర్‌టియు పెద్దలం ఆరుగురం కలిసి వెళ్లి ముఖ్యమంత్రికి ఉపాధ్యాయ విద్యాశాఖ సమస్యల గురించి వివరించగా త్వరలోనే పెండింగులో సమస్యలన్నీ పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు. అందులో భాగంగానే 20వేల ఉపాధ్యాయులకు పదోన్నతులు 40 వేల ఉపాధ్యాయులకు బదిలీలు 1.05 లక్షల పోస్టుల స్థానచలన ప్రక్రియ జరిగినట్లు వివరించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంకు దగ్గరగా పిఆర్టియు సంఘం ఉంటుందన్నారు. పెండింగ్ బిల్స్ త్వరలోనే పూర్తిచేసినట్లు ఆయన హామీ ఇచ్చారు. 223 జీవో రద్దు, 302 జీవో పునరుద్ధరణ జరగనుందన్నారు. రాజాపేట మండలంలో పిఆర్టియు పూర్వ వైభవం కొనసాగేలా ప్రతి సంఘ సభ్యునిపై ఉందని రాజాపేట అంటే తనకెంతో అభిమానమని పూల రవీందర్ అన్నారు.

## ప్రొద్దుటూరు-లింగరాజు పల్లి గ్రామాల మధ్య బిటి రోడ్డు వేయాలి

**వలిగొండ ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు-లింగరాజుపల్లి గ్రామాల మధ్యన ప్రజలకు, రైతాంగానికి ఇబ్బందులు గురి చేస్తున్న మట్టి రోడ్డును వెంటనే బీటీ రోడ్డుగా మార్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఈనెల 1 నుండి 30వ తేదీ వరకు చేపట్టిన పల్లె పల్లెకు సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం పొద్దుటూరి గ్రామంలో సీపీఎం సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, మండల కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ ఏలే కృష్ణ, సీపీఎం శాఖ కార్యదర్శి పలుసం లింగం, సీపీఎం శాఖ సహాయ కార్యదర్శి పెద్దబోయిన నరసింహ, నాయకులు గడ్డం సుదర్శన్, బత్తుల పురుషోత్తం, నర్సింహ, ముత్యాలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు కష్టపడి చదవాలి

## రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నల్లగొండ అర్బన్, జూలై 1, ప్రభాతవార్త**

విద్యార్థినిలు కష్టపడి చదివి ఉన్నత స్థానాలు పొందాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.సోమవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్ఎల్ బి.సి.కాలనీలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ అనుకుంటే సాధించలేనిది ఏదీలేదని,సామాన్య కుటుంబంలో జన్మించి అబ్దుల్ కలాం రాకెట్‌ను కనుక్కోవడమే కాకుండా, భారతదేశ రాష్ట్రపతిగా పని చేశారని, మీభవిష్యత్తు మీచేతుల్లోనే ఉందని బాగా కష్టపడి చదివి జిల్లాకు,తల్లిదండ్రులకు,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.కేజీబీవీ పాఠశాల, కళాశాలకు స్పోర్ట్స్ కిట్స్‌తోపాటు,చిన్నచిన్న రిపేర్లు,వాటర్ ట్యాంకు, రిపేరీ వంటివి ఇదివరకె చేయించడం జరిగిందని, పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు. నూతన లైబ్రరీ భవనాన్ని పాఠశాల యాజమాన్యం కోరగా వెంటనే మంజూరుచేశారు. పాఠశాలకు వచ్చే రోడ్డును సిసి రోడ్డు చేయిస్తామని, అలాగే పాఠశాలకు అవసరమైన అంతర్గతవిద్యుత్ పోల్స్,లైటింగ్ మంచి సౌకర్యాలు అన్ని కల్పిస్తామని, విద్యార్థులు చదువు పైన దృష్టి పెట్టాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి 20 సైకిళ్లను విద్యార్థులకు పంపిణీచేశారు.ఎస్ఎల్‌బిసి పాఠశాల రాష్ట్రంలోనే అన్నింటిలో ముందుండాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదవడం విద్యార్థులు నామూషిగా భావించవద్దని,గ్రామీణ ప్రాంతం నుండి వస్తున్న విద్యార్థులకు గ్రామ ప్రాంతాల సమస్యలపై మంచి అవగాహన ఉంటుందని, అమ్మాయిలు దేనికి తీసిపోరాని,అబ్బాయిల కన్నా మెరుగ్గా చదువుతారని, స్త్రీఎంతో శక్తితో, పట్టుదలతో అన్ని విషయాలలో ముందు ఉంటుందని,చదువు అనే ఆయుధాన్ని ఉపయోగించి ఏదైనా సాధించవచ్చన్నారు. కేజీబీవీ పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థినులను అన్నింటిలో తీర్చిదిద్దాలని కోరారు.మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక సంస్థల అధినపు కలెక్టర్ టీ.పూర్ణచంద్ర, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌సిఓ అరుణకుమారి, ప్రిన్సిపల్ లలితకుమారి హాజరయ్యారు.





# ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే**

**భువనగిరి ప్రభాతవార్త:**

ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 82 ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా అధికారులు ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన చోట క్షేత్రస్థాయి పరిశీలన జరిపి పరిష్కరించాలని సూచించారు. ఇందులో రెవెన్యూ శాఖ 51, వ్యవసాయ శాఖ 3, ల్యాండ్ రికార్డ్ శాఖ 3, మున్సిపాలిటీ 7, గ్రామీణ అభివృద్ధి శాఖ 5, పంచాయతీ శాఖ 3, విద్యాశాఖ 3, జిల్లా పరిషత్ 2, సివిల్ సప్లై, పోలీసు, ఇరిగేషన్, విద్యుత్, ఉపాధి కల్పన శాఖలు ఒక్కొక్కటి చొప్పున ప్రజావాణి దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ లోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, కలెక్టరేట్ ఎఓ జగన్మోహన్ ప్రసాద్, జిల్లా అధికారులు ఉన్నారు.






# ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే**

**భువనగిరి ప్రభాతవార్త:**

ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 82 ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించారు.

జిల్లా అధికారులు ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన చోట క్షేత్రస్థాయి పరిశీలన జరిపి పరిష్కరించాలని సూచించారు. ఇందులో రెవెన్యూ శాఖ 51, వ్యవసాయ శాఖ 3, ల్యాండ్ రికార్డ్ శాఖ 3, మున్సిపాలిటీ 7, గ్రామీణ అభివృద్ధి శాఖ 5, పంచాయతీ శాఖ 3, విద్యాశాఖ 3, జిల్లా పరిషత్ 2, సివిల్ సప్లై, పోలీసు, ఇరిగేషన్, విద్యుత్, ఉపాధి కల్పన శాఖలు ఒక్కొక్కటి చొప్పున ప్రజావాణి దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ లోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, కలెక్టరేట్ ఎఓ జగన్మోహన్ ప్రసాద్, జిల్లా అధికారులు ఉన్నారు.






# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



**మఠంపల్లి జూలై 1 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమ ంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభా చార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**

భువనగిరి మండల పరిధిలోని హన్మపురం, బస్వపురం, ముత్తిరెడ్డిగూడెం, అనాజీపూర్ గ్రామాలలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం గ్రామాల వారీగా ప్రారంభించిన పలు అభివృద్ధి పనులు.. హన్మపురం మదిర కుర్మగుడెం గ్రామంలో బీసీ కమిటీ హాల్, ప్రహరీ గోడ, బస్వపురం గ్రామంలో ఫంక్షన్ హాల్, ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గది, డైనింగ్ హాల్ ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో కిచెన్ హాల్, అనాజిపురం గ్రామంలో సిసి రోడ్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని, గ్రామాలలో ఉన్న సమస్యలు గుర్తించి పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముద్దిరెడ్డిగూడెంలో ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ గౌడ్ ఆయనను శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, వైస్ ఎంపీపీ సంజీవరెడ్డి, ఎలిమినేటి కృష్ణారెడ్డి, జెడ్పిటీసీ సభ్యుడు సుబ్బూర్ బీరు మల్లయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# వైద్యవృత్తి పవిత్రమైనది : డాక్టర్ శంకర్

**త్రిపురారం,1జులై,ప్రభాతవార్త:**

వైద్యవృత్తి పవిత్రమైనదని,వైద్యులు దైవంతో సమానమని మండల వైద్యాధికారి డాక్టర్ రమావత్ శంకర్ అన్నారు. వైద్యుల దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్స్‌డేను ఘనంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద కాలంలో వచ్చే రోగులకు ఆత్మస్థైర్యం కల్పించి సకాలంలో వైద్యం అందించి ప్రాణాపాయం నుండి రక్షించడమే వైద్యుల కనీస ధర్మం అన్నారు. అనంతరం ఆయనను సిహెచ్‌ఓ తావు నాయక్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు లక్ష్మినారాయణ,పుట్ట గోపాల్‌రెడ్డి, సిబ్బంది నళినీకాంత్,కమలమ్మ,ఏఎన్ఎంలు ,తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయితీ నిధుల దుర్వినియోగంపై విచారణ

చింతలపాలెం జూలై 1 ప్రభాతవార్త

మండలపరిదిలోని గాంధీనగర్ తండా గ్రామ పంచాయితీలో నిధులు దుర్వినియోగం జరిగాయని వచ్చిన ఆరోపణలపై సోమవారం ఇంఛార్జ్ ఎంపిడివో జగదీష్ కుమార్ విచారణ నిమిత్తం గ్రామపంచాయితీకి వెళ్లి మాజీ సర ్పంచ్, పంచాయితీ సెక్రటరీ, గ్రామస్థులతో సమావేశమై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీ నిమిత్తం గ్రామపంచాయితీ రికార్డులను ఎంపిడిఓ కార్యాలయానికి తీసుకు వెళుతున్నట్లు జగదీష్‌కుమార్ తెలిపారు. సమగ్రవంతంగా విచారణ చేసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో గాంధీనగర్‌తండా మాజీ సర్పంచ్ బి.అరుణ, గ్రామపంచాయితీ కార ్యదర్శి అనితకుమారి, బి.నాగరాజు, గ్రామస్థులు, గ్రామపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# గురుకుల విద్యాలయాల బలోపేతానికి ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే మందుల సామేల్

మద్దిరాల, జూలై 1 ప్రభాతవార్త:

గురుకుల విద్యాలయాల బలోపేతానికి కృషి చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏడు కోట్ల రూపాయలతో నిర్మించిన కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాల చుట్టూ పహారి గోడను తన సొంత నిధులతో మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. పదో తరగతిలో 10కి 10 శాతం సాధించిన వారికి తన వంతు సాయం అందిస్తానని అన్నారు. గత ప్రభుత్వం ఆరువేల 700పాఠశాలలు మూసి వేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి గ్రామంలో పాఠశాల ఉండాలనే లక్ష్యంతో పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీవో సత్యనారయణ రెడి ్డ, స్పెషల్ ఆఫీసర్ తేజస్విని, మండల




కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల అవీల మల్లు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్ల వెంకన్న, మద్దిరాల ఎంపీటీసీ మార్త అనిత కృషమూర్తి, వల్లపు రమేష్ యాదవ్, పాల బిందెల శ్రీనివాస్, పచ్చిపాల వెంకన్నయాదవ్, పులిగిల్ల లింగన్నయాదవ్, చామకూరి శ్రీనివాస్ అధికారులు తదితరులు ఉన్నారు.

# నిండు చూలాలిగా ఉండి ..ప్రజా సేవే

## జడ్పీటిసి మామిడి అనిత అంజయ్యమచ్చలేని నాయకురాలు ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి

పెన్‌పహాడ్,1జులై,ప్రభాతవార్త:

ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అడుగుజాడల్లో నడవాలని ప్రజాసేవే లక్ష్యంగా సమాజంలో మంచి గుర్తింపుపొందుతూ ఎన్నికల సమయంలో నిండు చూలాలిగా ఉన్నప్పటికీ రాజకీయ ఆరంగేటం చేసిన జెడ్పీటిసి సభ్యురాలు మామిడి అనిత అంజయ్య తన పదవికాలంలో మచ్చలేని నాయకురాలిగా పేరు తెచ్చుకున్నారని మాజి మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగందర్‌రావు అన్నారు.జెడ్పీటిసి సభ్యురాలుగా 5 సంవత్సరాల పదవీ కాలం ముగియనున్న సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారి చేతులమీదుగా మామిడి అనిత అంజయ్య దంపతులను




శాలువాలుపూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పీటిసి సభ్యురాలు మాట్లాడుతూ తాను ఈ స్థాయికి ఎదగడానికి సహకరించిన జగదీష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తన పదవి ముగిసినప్పటికీ ప్రజల మధ్యఉంటూ ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తానని, పార్టీ అభివృద్ధికోసం జగదీష్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తానని అన్నారు.

## విద్యుత్ ఘాతానికి గుర్రై గేదే మృతి -రూ.70వేలు ఆస్తి నష్టం

వేములపల్లి ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గుర్రై పాడిగేదే మృతి చెందగా రూ.70వేలు ఆస్తి నష్టం సంభవించిన సంఘటన సోమవారం వేములపల్లి మండలంలో చోటు చేసుకుంది. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మొల్కపట్నం గ్రామ పంచాయతీ పరిధిలోని(గోదాం)కి చెందిన కడకండ్ల చిన్నరాములు పాడిగేదే మేతకు వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గుర్రై మృతి చెందింది. పాడి గేదే మృతి చెందడంతో తనకు రూ.70వేలు ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం తనకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. సంఘటన స్థలాన్ని బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పేరెల్లి నగేష్ సందర్శించి గేదె యజమాని చిన్న రాములును ప్రమాదం జరిగిన వివరాలను తెలుసుకుని విద్యుత్ అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

## అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

వేములపల్లి ప్రభాతవార్త:

తెలంగాణ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి అభివృద్ధి నిధులు రూ.10లక్షల వ్యయంతో వేములపల్లి మండల కేంద్రంలోని ఎంఆర్‌సి బిల్డింగ్ ఆవరణలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న అంగన్వాడీ భవనాన్ని సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రారంభించారు. . మండల కేంద్రంలో అంగన్వాడీ శాశ్వీత భవన నిర్మాణానికి నిధులు కేటాయించిన ఎమ్మెల్సీ అలుగువెల్లి నర్సిరెడ్డికి ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన్ శశిధర్ రెడ్డి, ఎంపీటీసీ చల్లబొట్ల చైతన్య ప్రవీణ్ రెడ్డిలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, జడ్పీటీసీ ఇరుగు మంగమ్మ వెంకటయ్య, పీఏసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్, పంచాయతీరాజ్ ఏఈ చిల్లంచరలన ఆదినారాయణ, ఎంఈఓ బాలాజీనాయక్, అంగన్వాడీ సూపర్వైజర్ సునీత, అంగన్వాడీ టీచర్లు రజిత, శశికళ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మద్దిరాల, జూలై 1 ప్రభాతవార్త:



మండల పరిధిలోని పోలుమల్ల గ్రామానికి చెందిన ఎంపీటీసీ ఏలేటి ఉమా మల్లారెడి ్డ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై సోమవారం మండల కేంద్రంలోని మండల కా ంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు 50మంది చేరగా వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలను కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన ఎల్లు అశోక్ రెడ్డి నాయనమ్మ ఎల్లు నరసమ్మ దశదినకర్మలో ఎమ్మెల్యే హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్ల వెంకన్న, పాక అమృతమల్లు, పోలుమల్ల గ్రామశాఖ అధ్యక్షుడు శ్యాంరెడ్డి,మామునూరి ఉపేందర్, పాలబిందెల శ్రీనివాస్, ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్‌లో మానస ప్రతిభ

త్రిపురారం,1జులై,ప్రభాతవార్త:



స్థానిక ఆల్ఫా ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన టి.మానస పాలిటెక్నిక్ ప్రవేశపరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిని ్సపల్ ఎస్ఏ సలీం తెలిపా రు.సోమవారం ఆయన వ తూ పాలిటెక్నిక్ ప్రవేశపరీక్షలో హైద్రాబాద్‌లోని రామాంతపూర్ జెఎన్ పాలిటెక్నిక్ కళాశాలలో ఈసిఈ విభాగం 917 ర్యాంకు సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆమెను పాఠశాల ఉపాద్యాయులు, సహచర విద్యార్థులు అభినందించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

తిరుమలగిరి ప్రభాతవార్త:




డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో తిరుమలగిరి మున్సిపాలిటీలోని డాక్టర్ల అందరికీ సోమవారం సన్మానం చేశారు. ఈ కార్యక్రామనికి ముఖ్యఅతిథిగి హాజరైన జిల్లా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ.. డాక్టర్లు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం సేవ చేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లెల వందన, స్టార్ హాస్పిటల్ డాక్టర్ నారాయణ స్వామి, డాక్టర్ విజయేందర్, డాక్టర్ అనిల్, డాక్టర్ రాజు, గ్రామీణ వైద్యులు రామచంద్రన్ గౌడ్, గిరి గౌడ్, సుందర్, చంద్రారెడ్డిలను సాలులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశ్, కార్యదర్శి గణేష్, కోశాధికారి డాక్టర్ రమేష్, కాకి వెంకట్ రెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, కృష్ణమాచారి, పద్మారెడ్డి, అయిత శ్రీనివాస్, స్టార్ హాస్పిటల్ డైరెక్టర్ అంబేద్కర్, సిహెచ్ఓ మాలోతు బిచ్చు నాయక్, సూపర్వైజర్ స్వరూప కకుమారి, నర్సింగ్ ఆఫీసర్ సుభద్ర, నరసింహారెడ్డి, తేజస్, రాజు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం అమలుతో గ్రామాల అభివృద్ధి

-ఎంపీపీ చీర శ్రీశైలం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలాది కూలీల కుటుంబాలకు ఉపాధితో పాటు గ్రామాల అభివృద్ధి కూడా జరుగుతుందని యాదగిరిగుట్ట మండల పరిషత్ అధ్యక్షులు చీర శ్రీశైలం అన్నారు. సోమవారం యాదగిరిగుట్టలో యాత్ర, ప్రజా పర్యవేక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పతకం సమగ్ర అమలుపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ చీర శ్రీశైలం, అడిషనల్ డీఆర్డీఓ సురేష్ కుమార్‌లు మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం అమలులోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో కూలీలకు వందరోజుల పని గ్యారంటీ వచ్చిందని, ఈ పథకం వల్ల గ్రామాల్లో అనేక సుస్థిర ఆస్తులు నిర్మించబడ్డాయని అన్నారు. అలాగే భూ అభివృద్ధి పనులు, కందకాలు తీయడం, పశువుల కొట్టాల నిర్మాణం లాంటి పనులు జరిగాయని అన్నారు. అలాగే ఉపాధి కూలీలకు కూడా పని ప్రదేశంలో కొన్ని కనీస సౌకర్యాలు కల్పించవలసి ఉన్నదని అన్నారు. యాత్ర డైరెక్టర్ సురుపంగ శివలింగం అధ్యక్షతన జరిగిన సమావేశంలో జడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఎంపీడీఓ నవీన్ కుమార్, ఏపీఓ నారాయణ, కేసరి యూత్ క్లబ్ అధ్యక్షుడు రేగు బాలనర్సయ్య, ఎంపీఓ చంద్రశేఖర్, అంబుడ్స్‌మెన్ వేణులు ప్రసంగించారు. అనంతరం క్లైమెట్ చేంజ్‌పై అవగాహన కల్పించేందుకు యాక్షన్ ఎయిడ్ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. ఈ సదస్సులో ఈసీ రాజశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్లు వెంకట్ నారాయణ రెడ్డి, ప్రేమలత, ఫీల్డ్ అసిస్టెంట్లు, యాక్షన్ ఎయిడ్ వాలింటర్లు చంద్రకళ, శోభరాణి, కవిత, ప్రేమలత, స్వప్న, మాధవి, శ్రావణి, వివిధ గ్రామాల నుండి ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి నమిల కేదారి గౌడ్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట గ్రామంలో మరణించిన చల్లూరు బిక్షపతి కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ సోమవారం 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మహేందర్ గౌడ్, ఎర్రగోకుల కృష్ణ, చింతల కిష్టయ్య, లక్ష్మయ్య, కనకయ్య, సదాల్ రాజనర్స్, నాని అవినాష్, ప్రశాంత్, మహేష్, ప్రవీణ్, చింటూ, సాయి, గణేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## డాక్టర్స్‌డే సందర్భంగా గైనకాలజిస్ట్ గంపల శిరీషకు సన్మానం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 1 ప్రభాతవార్త




హుజూర్‌నగర్ పట్టణంలోని మహిళ వైద్యురాలు, గైనకాలజిస్ట్ గంపల శిరీషను డాక్టర్స్‌డే సందర్భంగా ఆర్యవైశ్య వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో సోమవారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గంపల శిరీష మాట్లాడుతూ వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ముఖ్యంగా స్త్రీలు ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు పబ్బతి స్రవంతి, సెక్రటరీ చేపూరి వాణి, ఒరుగం టి మనీషా, ఇతర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



డాక్టర్స్ డే సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ సుధీర్ రెడ్డి, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, ఆయుష్ అనుభవ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవిలను సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్న డాక్టర్ల సేవలను కొనియాడారు. 24 గంటలు అందుబాటులో ఉంటూ వైద్యంతో ప్రజల ప్రాణాలను కాపాడుతున్న డాక్టర్ల సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, పీహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

**-జర్నలిస్టుల ఆధ్వర్యంలో డాక్టర్స్ డే**

తుర్కపల్లి మండల కేంద్రంలో డాక్టర్స్ డే సందర్భంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, ఆయుష్ అనుభవ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, మాదాపూర్ సుశ్రుత గ్రామీణ వైద్యుల జిల్లా వర్కింగ్ పిసికే నర్సింగరావు, గ్రామీణ వైద్యుడు బొడ్డు కృష్ణలను రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు ఉప్పల రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణ వైద్యుల సేవలు మరువలేనివని అన్నారు.

## రైతు భరోసా పథకంపై అభిప్రాయ సేకరణ

శాలిగౌరారం ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా పథకముపై బుధవారం శాలిగౌరారం పీఎసిఎస్ కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని సంఘం చైర్మన్ తాళ్లూరి మురళి, సీఈవో నిమ్మల ఆంజనేయులు సోమవారం ప్రకటన తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా జిల్లా వ్యవసాయ అధికారులు పాల్గొంటారన్నారు. రైతులు ఈ కార్యక్రమానికి హాజరై అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు.

## ఇన్‌ఛార్జ్ ఎంపీడీవోగా సుందరయ్య

శాలిగౌరారం ప్రభాతవార్త:

శాలిగౌరారం మండల పరిషత్ ఇన్చార్జ్ ఎంపీడీవోగా గాదరి సుందరయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎంపిడివో పనిచేసిన రేఖల లక్ష్మయ్య శనివారరం పదవి విరమణ పొందడంతో కార్యాలయ సూపరింటెండెట్‌గా పనిచేస్తున్న గాదరి సుందరయ్య పూర్తిస్థాయి ఇన్చార్జ్ ఎంపీడీవోగా నియమిస్తూ జెడ్పీ సీఈఓ నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఆయన ఉత్తర్వుల మేరకు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భక్తి,శ్రద్ధలతో హరే రామ నామ జప యజ్ఞం

-ప్రసాద దాత గౌటే సందిల ఉపేందర్, శివకుమార్, లక్ష్మి గణేష్‌లు

రాజాపేట ప్రభాతవార్త:



గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శివరామకృష్ణ భజన మండలి వారిచే సోమవారం రాత్రి భజన, శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర్మ శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, బుడమ సత్యనారాయణ, నాల్ల శేఖర్, మార్త జగదీశ్వర్, నంగునూరు సోమయ్య, ఆడెపు శేఖర్, వినయ్, సాయికిరణ్, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆయియం(మఠం) వంశపారంపర్య పూజారి మహంత్ రామేశ్వర్ దాస్ వైష్ణవ్, కటకం లక్ష్మణ్, కటకం ప్రణవి, చిన్నం చంద్రశేఖర్, సోమసాని చంద్రం తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. రాజాపేటకు చెందిన గౌటే సందెల ఉపేందర్, శివప్రసాద్, లక్ష్మి, గణేష్‌లు ప్రసాద వితరణ చేశారు. అర్చకులు అష్టోత్తర పూజలు చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు.

## రైతు భరోసాపై అభిప్రాయాల సేకరణ



**అడ్డగూడూరు ప్రభాతవార్త:** రైతు భరోసా పథకం అమలు రైతులకు రైతుల అభిప్రాయం మేరకే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుందని పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అన్నారు. అడ్డగూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణంలో చైర్మన్ అధ్యక్షతన సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి రైతుల నుండి అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, డిసిఓ నాగమణి, ఆడిటింగ్ అధికారి శైలజ, సీఈఓ వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీర్లకు మంత్రి పదవి ఇవ్వాలంటూ ఆర్యవైశ్యుల ప్రత్యేక పూజలు

రాజాపేట ప్రభాతవార్త:

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని సోమవారం ఆలేరు నియోజకవర్గ ఆర్యవైశ్యులు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. కరోనా సమయంలో ఇతర సందర్భాలలో 10 సంవత్సరాలపాటు సొంత డబ్బులతో సేవా కార్యక్రమాలు నిర్వహించి కోట్ల రూపాయాలను పేదలకు అందజేసిన మానవతావాదిగా బీర్ల ఐలయ్య ప్రత్యేక గుర్తింపు పొందాడని, అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలకు అండగా ఉండి మనోధైర్యాన్ని నింపిన వ్యక్తిగా బీర్ల ఐలయ్య గుర్తింపు పొందాడన్నారు. ఆలేరు నియోజకవర్గ అసెంబ్లీ చరిత్రలో రికార్డు స్థాయిలో సుమారు 50 వేల మెజారిటీతో గెలుపొందిన ఏకైక ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య చరిత్రలో నిలిచిపోయాడని, అనంతరం జరిగిన ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపులో ప్రత్యేక పాత్ర పోషించాడని వారు చెప్పారు. పది సంవత్సరాలుగా పేరుకుపోయిన సమస్యలను వేగంగా పరిష్కరిస్తూ ఇతర పార్టీల నాయకుల మన్ననలు పొంది ఐలయ్య నాయకత్వం పట్ల అనేకమంది ఇతర పార్టీల నుండి వాలంటరీగా కాంగ్రెస్ పార్టీలో చేరడం మరొక ప్రత్యేకత అన్నారు. బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇచ్చి ఆలేరు అభివృద్ధి కోసం సహకరించేలా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నువ్వుల రమేష్, పులివెందుల శివ నాగేందర్, కోకల రవి, చందా సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.